నవతెలంగాణ
1
వరంగల్-ములుగు
శనివారం | జులై 13, 2024 | www.navatelangana.com

ఎస్సై శ్రీనివాస్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నల్లబెల్లి

పై అధికారుల వేధింపుతో ఆత్మహత్యయత్నం చేసి మతి చెందిన ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ స్వగ్రామం నల్లబెల్లి మండలంలోని నారక్కపేట గ్రామానికి శుక్రవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు వెళ్లి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం పరంగా అందించవలసిన ప్రతి సౌకర్యాన్ని కల్పిస్తామని కుటుంబానికి హామీ ఇచ్చారు. అనంతరం శ్రీనివాస్ భార్య పిల్లలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాదాసి సురేష్ డిపిఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కలకోటి మహేందర్ , అజ్మీర వెంకట్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, రేణిగుంట్ల ప్రవీణ్, అయినవత్ రాంబాబు, కొంకటి లక్ష్మీనారాయణ, వక్కల చంద్రమౌళి, జిల్లా శంకర్ పథ్విరాజ్ పాల్గొన్నారు.



విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపాలి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడా స్ఫూర్తిని నింపాలని ఇల్లంద ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు విజయ అన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కష్ణ (సాంఘికశాస్త్రం) సుజాత (బయో సైన్స్) ఇరువురు ఉపా ధ్యాయులు సుమారు పదివేల విలువ గల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడా స్ఫూర్తితో మానసికంగా, శారీరకంగా దఢత్వాన్ని కలిగి ఉంటారని పిల్లల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలిగి తీసేలా ఉండాలని విజయ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీ భవానితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హంతకుడికి కఠిన శిక్ష పడేలా కృషి చేస్తా

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

హంతకుడు ప్రేమోన్మాది నాగరాజును ప్రభుత్వం పరంగా ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలాకషి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని 16చింతలతండ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి ఉన్మాది చేతిలో హత్య గురైన బానోతు శ్రీనివాస్, సుగుణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లితండ్రులను కోల్పోయిన పిల్లల చదువులకు వారి రక్షణకు ప్రభుత్వం తరుపున ఖర్చుల నిమిత్తం నాలుగు లక్షల25వేల రూపాయలు ప్రభుత్వ నుండి ఎక్స్ గ్రేషియా అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్‌ను శుక్రవారం వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మా నించారు. హైదరాబాద్‌లోని ప్రీతమ్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జ రవీందర్‌రెడ్డి, బీసీ విభాగం జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య, మండల మైనారిటీ విభాగం అధ్యక్షులు అక్బర్,గ్రామ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యామ్నాయ వ్యాపారాలతోనే ఉపాధి

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రత్యామ్నాయ వ్యాపారాలతోనే ఉపాధి అవకాశాలు ఉన్నాయని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు అన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో శుక్రవారం నూత నంగా ఏర్పాటు చేసిన మదీన రైతు చికెన్ బజార్‌ను కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవందర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మడ్డి రాజ్‌కుమార్, స్థానిక కాంగ్రెస్ నేతలు ఎద్దు సత్యనారాయణ, పొశాల వెంకటేశ్వర్లు, మహమ్మద్ చోటే, గడ్డం సమ్మయ్య, కుమారస్వామి, తాళ్లపెల్లి శ్రీనివాస్,కార్యదర్శి రామారావు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అన్నారు. శుక్రవారం శంభునిపేట గిరిప్రసాద్‌నగర్‌లో 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమంలో భాగంగా మలేరియా విభాగం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పరి సరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, బాయిలాజిస్ట్ మాధవరెడ్డిలు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండా లని ప్రతి మూడు నెలలకు ఒకసారి నీరు నిలిచే పాత్రలు, టైర్లు కొబ్బరి బోండాలు, పూల తొట్టెలు, పాత సామాన్లు డ్రమ్ములు, గోలాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. లేనియెడల వర్షం నీరు నిలిచిన వాటిలో బ్యాక్టీరియా చేరి దోమలు తయారై డెంగ్యూ మలేరియా విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ హెల్త్ అసిస్టెంట్ శివకుమార్, సిబ్బంది నవీన్, శివ, జనార్ధన్, కిరణ్, హరినాథ్, మురళి, రంజిత్, యాదగిరి, రబ్బాని, సతీష్ పాల్గొన్నారు.



మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, కలెక్టర్‌ను కలిసిన మార్కెట్ కార్యదర్శి నిర్మల

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్య దర్శిగా బాధ్యతలు స్వీక రించిన పోలెపాక నిర్మల శుక్రవారం మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మీబాయి, సత్య శారదా దేవి లకు కార్యదర్శి నిర్మల పూలబొకే అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలక నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి ఫాసియొద్దీన్, అకౌంటెంట్ రాజ్‌కుమార్, రాజేందర్ పాల్గొన్నారు.



నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ నెక్కొండ

నెక్కొండ మండలంలోని నేడు శనివారం ఉదయం 8 నుండి 12 గంటల వరకు 33/11 కేవీ పత్తిపాక, నాగారం, రెడ్లవాడ యందు సబ్ స్టేషన్ మెయింటనెన్స్ పనుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ నర్సంపేట డిఈ శ్రీధర్ తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు గమనించి సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

వినియోగదారులు సహకరించాలి

ఎన్పీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ పుల్సం నాగేశ్వరరావు

నవతెలంగాణ-ములుగు



నేడు జిల్లాలో 132/33,33/11కేవి ఉప కేంద్రాల్లో మరమతులు దష్ట్యా విద్యుత్ అంతరాయం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వినియోగ దారులు సహకరించాలని ఎన్పీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ పుల్సం నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 132/33 కెవి ఉపకేంద్రం, ఇతర 33/11 కెవి ఉప కేంద్రాలలో మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు. ములుగు, పత్తిపల్లి, కాశీందేవపేట, మల్లంపల్లి, అబ్బాపూర్, రామచంద్రాపూర్, పందికుంట, వెంకటాపూర్, లక్ష్మీదేవిపేట, నర్సాపూర్, వెళుర్లపల్లి, గోవిందరావుపేట, తాడ్వాయి, సమ్మక్క సారలమ్మ, ఏటూరు నాగారం, కన్నయ్యగూడెం, రాజుపేట, ఏకే మల్లారం ,వాజేడు, వెంకటాపురం ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్రంలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యార ప్రశాంత్ అన్నారు.రాష్ట్రంలో ఉపకార వేతనాలు విడుదల చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యార ప్రశాంత్ మాట్లడతూ గత ఆరేళ్ల నుంచి విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడంలేదన్నారు. ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుంచి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఉన్నత చదువులకు వెళ్లాలనే విద్యార్థులు తల్లి దండ్రులు సర్టిఫికేట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్కాలర్ షిప్స్ ,ఫీజు రీయంబర్స్ మెంట్స్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు, వాటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ ఆయా మార్గదర్శకాలు ప్రభుత్వమే అమలు చేయడం లేదని, అకడమిక్ ఇయర్ ప్రారంభంలోనే విద్యార్థుల నుండి దరఖాస్తులు తీసుకోని ప్రభుత్వం పరిశీలన చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హై స్కూళ్లలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు వెంటనే నిర్మించాలన్నారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్, జిల్లా కమిటీ సభ్యుడు మహేష్, విద్యా ర్థులు సాయి ప్రవీణ్, చందు, ఈశ్వర్, నరేష్, స్వామి, సుధీర్, మానస, రక్షిత, నికిత, అఖిల పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-ఖానాపురం

పాకాల చివరి ఆయకట్టు వరకు రైతుల పంట పొలాలకు నీరు అందించి రైతులకు అండగా ఉంటామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు ఖరీఫ్ పంట కోసం రైతులు వేసుకున్న వరిసాకు పొలాల నారుమడులకు శుక్రవారం పాకాల నీటిని విడుదల చేసి, కట్టమీద నెలకొన్న కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాకాల ఆయకట్టు రైతులకు గత యాసింగి సాగుకై పూర్తిస్థాయిలో నీరు అందించి రైతులకు అండగా నిలిచామని గుర్తు చేశారు. ఖరీఫ్



సీజన్లో కూడా రైతులకు అండగా ఉండి పాకాల తూములను మరమ్మత్తులు చేసి ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి చివరి ఆయకట్టు రైతుల పంట పొలాల వరకు పూర్తిస్థాయిలో నీరు అందించి అండగా ఉంటామని అన్నారు. అందుకుగాను ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. మన ప్రాంత రైతులకు పాకాల సరస్సు అందుబాటులో ఉండడం అదష్టమని అన్నారు. ప్రపంచంలో ప్రఖ్యాత గాంచిన పాకాల సరస్సును కాలుష్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే కాకుండా ప్రత్యేక నిధులతో అభివద్ధి చేస్తామని తెలిపారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్రావు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, సాగర్ రావు, అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్డి శ్రీనివాస్ నాతోపాటు తదితర పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రియురాలు దక్కలేదనే కోపంతో హత్య

దంపతుల హత్య కేసులలో నిందుతుడు అరెస్టు

నవతెలంగాణ-నర్సంపేట

ప్రేమించిన ప్రియురాలు దక్కలేదనే కోపంతో కుటుంబంపై దాడి చేసి హత్యకు పాల్పడిన సంఘటనలో నిందుతుడిని పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. శుక్రవారం పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వరంగల్ తూర్పు డీసీపీ రవీందర్, ఏసీపీ కిరణ్ కుమార్, నిర్వ హించిన విలేకరుల సమావేశంలో మాటాడారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన మేకల నాగరాజు అనే యువకుడు చెన్నారావుపేట మండలం పదహారు చింతల తండాకు చెందిన భానోతు సుగుణ, శ్రీను అనే దంపతులకు చెందిన కూతురు దీపికతో ఐదేండ్ల క్రితం పరిచయం ఏర్పడింది. ప్రేమించి పెండ్లీ చేసుకొనేందుకు నిర్ణయించుకొని 2023 అక్టోబర్ చివరిలో హైదరాబాద్‌కులోని జగదీర్‌గుట్టలో ఆశ్రయం తీసుకున్నారు. అక్కడ నవంబర్ నెలలో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇంటి నుంచి వెళ్లిన దీపిక ఆచూకీ కోసం తల్లిదండ్రులు సుబేదారి



పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడి పోలీసులు నాగరాజు, దీపికను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. తాము పెండ్లీ చేసుకొన్నామని కలిసే ఉంటామని చెప్పారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో నివస్తున్న క్రమంలో ఇద్దరి నడుమ గొడవలు మొదలైయ్యాయి. ఇక తాను నాగరాజుతో ఉండలేననీ దీపిక తన తల్లి సుగుణకు ఫోన్ చేసి చెప్పింది. తల్లి వెళ్లి దీపికను సొంత ఊరు పదహారుచింతల తండాకు తీసుకొచ్చింది. అప్పటి నుంచి దీపిక తల్లిదండ్రులతోనే ఉంటుంది. దీపికను తన నుంచి విడదీశారనే కోపంతో నాగరాజు పలు మార్లు తీసుకెళ్లడానికి ప్రయత్నించాడు. నాగరాజు ఆ కుటుంబంపై పగతీర్చుకోవాలని గుండెంగా గ్రామానికి ఐదు నెలల క్రితం వచ్చి తిరిగి ఆటో నడుపుకుంటూ ఉంటూ జీవనం సాగించాడు. దీపిక కుటుంబాన్ని తుదముట్టించాలనే కోపంతో నెల రోజుల క్రితం నెక్కొండ గ్రామంలో వేట కొడవలిని కొనుగోలు చేసి పతకం పన్నాడు. ఈ నెల 11న ఒంటి గంట ప్రాంతంలో పదహారు చింతల తండాలోని దీపిక ఇంటికొచ్చాడు. తొలత ఇంటి ముందు రేకులషెడ్డులో నిద్రిస్తున్న దీపిక తన తల్లి సుగుణ, తండ్రి శ్రీనుపై విచణరహితంగా వేటకొడవలితో నరికాడు. ఇంటో నిద్రస్తున్న దీపిక తమ్ముడు మదన్‌లాల్ మెడపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. తల్లి సుగుణ అక్కడిక్కడే మృతి చెందగా, తండ్రి శ్రీను నర్సంపేట ఏరియా ఆసుపత్రిలో తరలించగా అక్కడ చినిపోయాడు.ఈ ఘాతకానికి పాల్పడిన నాగరాజు అక్కడి నుంచి పరరాయ్యాడు. మృతుడు శ్రీను తల్లి ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు వెళ్లి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం నెక్కొండ సీఐ చంద్రమోహన్, ఎస్ఐ అరుణ్ తన సిబ్బందితో హన్మకొండలోని వడ్డెపెల్లి వద్ద గాలింపులు చర్యలు చేపడుతుండగా నాగరాజును పట్టుకున్నారు. అదుపులోకి తీసుకొని విచారించారు. ఘటన నేరాన్ని అంగీకరించిన నాగరాజుపై కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు పంపించామని డీసీపీ రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, నెక్కొండ సీఐ పాల్గొన్నారు.

విపత్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

తహసిల్దార్ రవీందర్

జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో అవగాహన

నవతెలంగాణ -తాడ్వాయి

వరదలతో వచ్చే విపత్తులను ఎదుర్కొనేందుకు ప్రజల సిద్ధంగా ఉండాలని స్థానిక తహసిల్దార్ తోట రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఊరట్టం, ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లో విద్యార్థులతో గ్రామస్తులతో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) ఆధ్వ



ర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ తోట రవీందర్, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ భూపాల్ కుమార్, ఎంపీడీవో సుమన వాణి లు మాట్లాడుతూ వరదలు, భూకంపం, రోడ్డు ప్రమాదాలు, ఆకస్మిక గుండె పోటు తదితర ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు, వాలంటీర్లకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. విపత్తులు సంభవించినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఆదర్శప్రాయమైన ధైర్య సాహసాలు, నిబద్ధతతో కూడిన వత్తి నైపుణ్యాలతో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆపదలో ఉన్న వారిని రక్షించాలన్నారు. కార్యక్రమంలో ఊరట్టం పాఠశాల హెచ్ఎం ఈసం రమేష్, ఎస్ డి ఆర్ ఎఫ్ టీం సభ్యులు హెచ్ రవి కుమార్, గ్రామ పెద్దలు, వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అద్దె బస్సును ఢీకొట్టిన లారీ



15 మంది గాయాలు

క్షతగాత్రులను పరామర్శించిన ఆర్ఎం, డీఎం

నవతెలంగాణ-ములుగు

వరంగల్ 2 డిపోకు చెందిన అద్దె ఎక్స్‌ప్రెస్ బస్సు 33మంది ప్రయాణికులతో హనుమకొండకు వెళ్తుండగా పందికుంట-మల్లంపల్లి మధ్య ఫారెస్ట్ రీసర్చ్ సెంటర్ వద్ద శుక్రవారం ఓ లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టినట్టు వరంగల్ 2డిపో డీఎం సురేష్ తెలిపారు. దీంతో బస్సులోని 15 మంది ప్రయాణికులకు, బస్సు కండక్టర్కు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలైన 15 మంది ప్రయాణికులను 108ద్వారా ములుగు ఏరియా హాస్పిటల్‌కు తరలించినట్టు తెలిపారు. లారీ డ్రైవర్‌పై ములుగు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ప్రమాద స్థలాన్ని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను, డిప్యూటీ ఆర్ఎం కె. భానుకిరణ్, డిపో మేనేజర్ వరంగల్-2 జి.సురేష్, డిపో మేనేజర్ వరంగల్-1 మోహన్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ జోష్న, ఎస్టిఐ కుమార్ పరిశీలించారు. ములుగు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు.

ముదిరాజ్‌లను బీసీ ఏలోకి మార్చాలి



నవతెలంగాణ-పర్వతగిరి

ముదిరాజులను బిసి డి నుండి బీసీ ఏలోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, జిల్లా అధ్యక్షులు పొన్న మొగిలి, ఎస్ఆర్ఐ విభాగం రాష్ట్ర ఇంచార్జ్ శానబోయిన రాజకుమార్, వరంగల్ జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటార్ చొప్పరి సోమయ్య లు శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల మైనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అభయహస్తంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్‌లకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వోలకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెరువులు, కుంటల్లో ముదిరాజ్‌లకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని కోరారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్‌లకు స్థానం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి సదానందం, నాయకులు కోటి,చెవ్వ కాశీనాథం, అల్లాడి నరసయ్య,యువత జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా రాకేష్, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం వర్ధన్నపేట అధ్యక్షులు భూష సుధాకర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని తహసిల్దార్ ఫణికుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్లో 75వ వన మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వ హించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు వర్షాలు సమద్ధిగా కురవాలంటే వక్షాలు ఎంతో అవసరమని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్, సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయ గోపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అండె కరుణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్‌గౌడ్, కొండపర్తి కష్ణమోహన్, వళ్ల వేణు, దామెర గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యకు సన్మానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను శుక్రవారం శివాలయం, భక్త మార్కండేయ ఆలయం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ సారయ్యను కలిసిన ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువతో ఘనంగా సత్కరించారు. కార్య క్రమంలో అర్చకులు గణేష్, మధు, శివప్రసాద్, రాజేశ్వరరావు, కొండేటి రజనీకాంత్, కొమురయ్య, చంద్రమౌళి, వైకుంఠం, డాక్టర్ ఈశ్వరయ్య పూర్ణచందర్ ఆంజనేయులు సత్యనారాయణ, శ్రీరాములు, రజనీకాంత్, బాలరాజు, రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఎల్లయ్య గూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన మంచాల సదయ్య, బాషబోయిన రమేష్ సహాయ సహకారాలతో పేద విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం అంగోత్ భద్రయ్య చేతుల మీదుగా ఉచిత నోట్స్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ, నిరుపేద విద్యార్థులకు దాతలు ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, రాణి, సత్యనారాయణ, స్వామి, యాకయ్య, పావని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాష్

నవతెలంగాణ-నల్లబెల్లి

వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్వో ప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి సిబ్బంది డ్యూటీ టైమింగ్స్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు గ్రామాలలో హెల్త్ క్యాంపులను నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు. మందుల నిల్వ ప్రదేశాలు, కోల్డ్ స్టోరేజీ నిర్వహణ పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులను పరిశీలించి మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి ఆచార్య, స్టాఫ్ నర్స్ రంగారావు పాల్గొన్నారు.



నెక్కొండ ఉద్యానవన అధికారిగా తరుణ్

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ ఉద్యానవన అధికారిగా తరుణ్ శుక్రవారం నియామకమయ్యారు.ఈ సందర్భంగా తరుణ్ విలేకరులతో మాట్లాడుతూ ఉద్యానవన అధికారిగా నెక్కొండతో పాటు చెన్నరావుపేట, ఖాన్‌పూర్ ప్రాంతాలలోని ఉద్యా నవన రైతుల సందేహాలు, విచారణలపై ప్రత్యే కంగా దష్టి సారిస్తామన్నారు. రైతులకు అత్యంత శ్రద్ధతో సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, ప్రతి రైతు ఉద్యాన పంటలు, వ్యవసాయ పద్ధతులకు సంబంధించి సకాలంలో సహాయం, మార్గదర్శకత్వం పొందేలా చూడడమే నా ప్రాధాన్యత అన్నారు. హార్టికల్చర్ సంబంధిత విషయాలకు సంబంధించిన ఏవైనా సందేహాలు, సలహాల కోసం రైతులు నేరుగా 8977714053 నంబర్‌కు తరుణ్‌ను సంప్రదించాలన్నారు.



గృహజ్యోతికి ఎడిట్ ఆప్షన్

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గహజ్యోతికి ఎడిట్ ఆప్షన్ అవకాశాన్ని కల్పించినట్లు ఆ శాఖ జిల్లా అధికారి ఆనందం తెలిపారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల కేంద్రాన్ని శుక్రవారం ఆయన విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వర్ధన్నపేట విద్యుత్ వినియోగదారులకు గహజ్యోతి పథకానికి గతంలో దరఖాస్తు చేసుకొని సాంకేతిక, పొరపాటుతో తప్పుడు వివరాలు ఇచ్చి పథకాన్ని లబ్ది పొందని వినియోగదారులకు ప్రభుత్వం ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ అవకాశాన్ని కల్పించిందని విద్యుత్ శాఖ జిల్లా అధికారులు ఆనందం బిక్షపతి తెలిపారు. గ్రామపంచాయతీకి చెందినవారు ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీ పరిధిలోని వినియోగదారులు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రంలో తమ వివరాలను సరి చేసుకోవాలని సూచించారు.

వర్ధన్నపేటలో సదరం శిబిరం జయప్రదం

73 మంది దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం సదరం శిబిరానికి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 104మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ 73మంది పాల్గొనగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అర్హులైన దివ్యాంగుల అందరికీ జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ కార్యాలయం నుండి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు డీఆర్ డీఏ పెన్షన్ విభాగం అధికారులు పేర్కొన్నారు. ఈ శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్లు చందూనాయక్, భరత్, నరసింహారెడ్డి, వేణు,హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహస్వామి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

2

హనుమకొండ

శనివారం జులై 13, 2024 www.navatelangana.com

కార్యకర్తలకు అండగా ఉంటా : చల్లా

నవతెలంగాణ-ఆత్మకూరు



బీఆర్ఎస్ కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటూ కాపాడు కుంటనని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కోరు కొప్పుల సదానందం తండ్రి కొరుకొప్పుల సదయ్య కొద్ది రోజుల క్రితం మతి చెందడం జరిగింది. శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సదయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సెప్టెంబర్ 9లోగా కాళోజీ కళా క్షేత్రం పనులు పూర్తి చేయాలి

కళా క్షేత్రం నిర్మాణంపై కుడా చైర్మెన్ ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరుతో హనుమకొండలో నిర్మిస్తున్న కాళోజీ కళా క్షేత్రం నిర్మాణ పనులను శుక్రవారం కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మెన్ డాక్టర్ అశ్వినితానాజీ వాకడే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 9లోగా కాళోజీ కళా క్షేత్రం పనులు పూర్తి చేయాలని, సెప్టెంబర్ 9న ప్రారంభించేందుకు చర్యలు కళా క్షేత్రం నిర్మాణంపై ప్రత్యేక దష్టి పెట్టినట్టు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో శంకుస్థాపన చేసి తొమ్మిదేండ్లు గడిచినా పనులు పూర్తి చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళా క్షేత్రం నిర్మాణ పనులపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దష్టి పెట్టారని తెలిపారు. సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా కళా క్షేత్రాన్ని ప్రారంభించేందుకు ప్రత్యేక దష్టి పెట్టామని, జీ ఫ్లస్ ఫోర్ మాడల్‌లో నిర్మిస్తున్న క్షేతంలో ఒక్కో అంతస్తులో ఒక్కో ప్రత్యేకత ఉండేలా జరుగుతున్న సూపర్ స్ట్రక్చర్ నిర్మాణం, ఇంటీరియర్, మెకానికల్, ఎలక్ట్రికల్, ల్యాండ్ స్కేపింగ్, పాత్ వే, పార్కింగ్ పనులను, గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం, రిహార్సల్ రూమ్స్, గ్రీన్ రూం, మొదటి అంతస్తులో ఆర్టీయం, ప్రీ ఫంక్షన్ వేదిక, ఆఫీస్ రూంలు, ఫుడ్ కౌంటర్, స్టోర్ రూమ్స్, వాష్ రూమ్స్, మూడు మరియు నాలుగు అంతస్తుల్లో ప్రీ ఫంక్షన్ హాల్స్, లాబీ, బాల్కనీ, టెర్రస్, క్యాట్ వాక్ లాబీ నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

ప్రజలకు సేవలు అందించడంలో ముందుంటాం

టీఎన్‌జీఓ అధ్యక్షుడు ఆకుల రాజేందర్

నవతెలంగాణ-సుబేదారి

ప్రజలకు సేవలను అందించడంలో ముందుంటామని హనుమకొండ టీఎన్జీవోస్ యూని యన్ జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశం కలెక్టరేట్ లోని టీఎన్జీవో భవన్లో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించడంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ముందు వరుసలో ఉండి పనిచేస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా కషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సేవలు సకాలంలో ప్రజలకు చేరువయ్యేలా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సూచనల మేరకు పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యా, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని వాటిపై ప్రత్యేక దష్టి సారించారని, ఆ రెండు ప్రజలకు సకాలంలో అందితే ప్రజలు అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతారని పేర్కొన్నారు. అన్ని డిపార్ట్మెంట్లలోని ఉద్యోగులు కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు వారి నాయకత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు ఉద్యోగులుగా సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. బదిలీల్లో ఎవరికి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా జరుగుతాయని ఉద్యోగులకు నష్టం కలుగకుండా టీ ఎన్ జీ ఓస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి, డాక్టర్ ముజీబ్ హుస్సైనీ చూసుకుంటారని పేర్కొన్నారు. ఎవరికైనా బదిలీల్లో అభ్యంతరాలుంటే తమ దష్టికి తీసుకు రావాలని వాటి పరిష్కారం కొరకు కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు సలీం, రాజమౌళి,రాజేష్ ఖన్నా, సురేష్, ప్రణయ్ , అనుప్,రాజీవ్ పఠ్వీ రఫీ, పైడిరాజు,అశోక్,నరేష్,లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



సమయ పాలన పాటించడం తప్పనిసరి

కేయూ రిజిస్టర్ పి.మల్లారెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పని సంస్కతిని పెంపొందించడం మీ బాధ్యత అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో శుక్రవారం అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, సూపరింటెండెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కచ్చితమైన పని వేళలు, సమయపాలన తప్పనిసరి అన్నారు. ప్రాథమికస్థాయి శిక్షణ ఇవ్వటానికి యూనివర్సిటీ సిద్ధంగా ఉందన్నారు. ఉద్యోగుల హాజరు విషయంలో కఠినంగా ఉంటామన్నారు, క్షేత్ర స్థాయిలో పని చేసే ఉద్యోగుల సంఖ్య తగ్గిందని, ఆరోగ్యకరమైన పోటీని పెంపొందిస్తమని తెలిపారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్‌ల ఆలస్యం వల్ల కాలేజీలపై అదనపు భారం పడుతుందన్నారు, నూతనంగా కాంటాక్ట్ అవుట్ సోర్స్ ఉద్యోగులకు యూనివర్సిటీ నిర్వహణపై అవగాహన కల్పించాలని సూచించారు. అడ్మినిస్ట్రేషన్ ప్రొసీజర్ లు, అకౌంట్స్, ఆడిట్, కంప్యూటర్, ఆంగ్ల బాషాపై శిక్షణ కల్పిస్తామని తెలిపారు. పవర్ పాయింట్ ప్రెసెంట్ ద్వార నూతన అంశాలు తెలిపారు. నూతనంగా పదోన్నతి పొందిన సూపరింటెండెంట్ లు కష్ణ మూర్తి, ప్రతాప్, సదాశివుడును అభినందించారు.ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్‌లు, లైబ్రరీ అసిస్టెంట్‌లు, సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో ఎస్ఓ శ్రవంతి ఆధ్వర్యంలో వేలేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది విద్యార్థినులకు, సిబ్బందికి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ విశాలీ, హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ కుమార స్వామి, ఏఎన్ఎం కణకమ్మ, ఆశావర్కర్లు, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.



విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులకు దిశా నిర్దేశం చేయడమే కాక, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని మాజీ సర్పంచ్ వైనాల విజయకుమారస్వామి అన్నారు. మండలంలోని గట్లకానీపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసి ప్రమోషన్, బదిలీలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు టి. భాస్కర్, వి. వసంతలత, బి. కైలాస్, జె. విజయ్ కుమార్‌ల సన్మాన కార్యక్రమం శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కుమార్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ విజయ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని, పనిచేసిన చోట అంకితభావంతో పని చేస్తే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. గ్రామస్తులందరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువా, మెమెంటోతో సత్కరించారు. పదవ తరగతిలో ప్రథమ స్థానంలో వచ్చిన విద్యార్థికి వెయ్యి రూపాయల నగదు పారితోషికం అందజేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి మాజీ చైర్మన్ లు రాజేష్, రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమకొండలో ట్రాఫిక్ మళ్లింపు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని అశోక జంక్షన్ నుండి డిస్ట్రిక్ట్ బస్టాండ్ వెళ్లే మార్గంలో రోడ్డు మరమ్మత్తులు నిర్వహించేందుకు మున్సిపల్ అధికారులు నిర్ణయించడంతో నేటి అర్ధరాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు ఈ రోడ్డు మరమ్మత్తులు చేపట్టడంతో ఈ మార్గాన్ని తాత్కాలికంగా మూసి వేయబడుతుంది. వాహనదారులు ఏసియాన్‌మాల్, బాల సముద్రం, హనుకొండ చౌరస్తా నుండి డిస్ట్రిక్ట్ బస్టాండ్‌కు చేరుకోవాల్సి వుంటుంది.

విద్యారంగ సమస్యల్ని పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్

పెండింగ్ స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలి

కలెక్టరేట్‌ను ముట్టించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ ముట్టడించికలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8వేల కోట్ల దాకా స్కాలర్‌షిప్స్ ఫీజు, రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. విద్యార్థులు మూడేండ్లుగా స్కాలర్‌షిప్స్ ఫీజు రేయంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. విద్యా సంస్థలలో సర్టిఫికెట్స్ తీసుకుందామంటే డబ్బులు కట్టాలని యజమాన్యాలు విద్యార్థులను అడుగుతున్నారన్నారు. వెంటనే రాష్ట్రంలో పెండింగ్ ఉన్న బకాయిలను విడుదల చేయాలి అన్నారు. హనుమకొండ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ గురుకులాలకు ఎస్ యం హెచ్ హాస్టల్స్ కు సొంతభవనాలు లేవన్నారు. విద్యార్థులు అద్దె భవనల్లో ఉంటూ సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ చదువు కుంటున్నార న్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, పరిమళ ,జిల్లా సహాయ కార్యదర్శి అనూష ,జస్వంత్ మడికొండ ప్రశాంత్ ,సాయికిరణ్, బొచ్చు ఈశ్వర్, ఎండీ ఇస్మైల్, బొజ్జ హేమంత్, చెన్నూరు సాయి, ప్రదీప్, ఉదయ్, కోకిల సాయి తేజ, పవన్, ప్రవళిక, శిరీష, మౌనిక పాల్గొన్నారు.



డ్రగ్స్ నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవ తెలంగాణ-పరకాల

డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతో గంజాయి, గుడుంబా, డ్రగ్స్ రహిత నియోజకవర్గ పరకాలగా కషి చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, గుడుంబా, అక్రమ రవాణా నిర్మూలనకు కషి చేయాలన్నారు. డ్రగ్స్, గుడుంబా, గంజాయి నియంత్రణకు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమన్వయంతో పని చేయాలన్నారు. నాటుసారా తయారు రవాణా చేసే ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన సదస్సులను కల్పించాలన్నారు. యువత డ్రగ్స్, మత్తు పదార్థాల వైపు మొగ్గు చూపకుండా వారి ప్రాణాలకు ముప్పు తెచ్చు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అమ్మిన వారిపై ,సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు .గంజాయి లాంటి మత్తు పదార్థాలు నిర్మూలన కేవలం ఎక్సైజ్ శాఖ వారితో సాధ్యమవుతుందని తెలిపారు. నాటుసారాయికి ఉపయోగించే ముడి పదార్థాలు, బెల్లం, పట్టిక అమ్మేవారిపై ముందే గుర్తించి సంబంధిత తహసిల్దార్ ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చేవారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వారిపై, అక్రమ వ్యాపారం చేసే వారిపై రహస్యంగా సమాచారం తెలుసుకొని కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



భగీరథ నీరు బావిలోకి...

గేటువాల్స్ ఫెయిల్ కావడంతో వెనక్కి వస్తున్న నీరు

నిధులు మంజూరైన మరమ్మతుకు మోక్షం కరువు

బీసీ కాలనీవాసులకు సరిపడా అందని తాగునీరు

నవతెలంగాణ-శాయంపేట

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటింటికి శుద్ధమైన నీరు అందించాలని కోట్లాది రూపాయలు కేటాయించి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యం వల్ల అభాసు పాలవుతోంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల గేట్‌వాల్స్ మరమ్మతులు చేపట్టకపోవడంతో వాటర్ ట్యాంక్‌లో పడిన భగీరథ నీరు వెనక్కి వస్తూ మంచినీటి బావిలో పోస్తుంది. వివరాల్లోకి వెళితే.... శాయంపేట గ్రామంలోని బీసీ కాలనీలో కాలనీవాసుల కోసం వాటర్‌ట్యాంక్ నిర్మించారు. దేవుని చెరువు సమీపంలో మంచినీటి బావి తవ్వించి అక్కడి నుండి పైప్లైన్ వేసి తాగునీటిని ట్యాంకుకు మళ్లించి కాలనీవాసులకు తాగునీరు సరఫరా చేసేవారు. మిషన్ భగీరథ పథకం అమలులోకి రావడంతో భగీరథ నీటిని నేరుగా ట్యాంకులలోకి ఎక్కించి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. దేవుని చెరువు సమీపంలోని మంచినీటి బావి నుండి బీసీ కాలనీ ట్యాంక్ ఎక్కించే పైపులైనుకు బిగించిన రెండు గేట్‌వాల్వ్‌లు ఫెయిల్ కావడంతో ఇప్పటి వరకు మరమ్మతు పనులు చేపట్టలేదు. దీంతో ట్యాంక్‌లోకి నీరు ఎక్కించేటప్పుడు, ట్యాంక్ నుండి కాలనీలోకి నీటిని సరఫరా చేసేటప్పుడు భగీరథ నీరు రివర్స్లో మంచినీటి బావిలో పడుతున్నాయి. దీంతో కాలనీ వాసులకు కుళాయిల ద్వారా సరిపడా నీరు అందడం లేదు. వేసవికాలంలో బీసీ కాలనీ వాసులకు తాతాగునీటి ఎద్దడి నివారణ కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పైపులైను నిర్మాణం, గేట్‌వాల్వ్ మరమ్మతులు, మంచినీటి భావి వద్ద కంచె ఏర్పాటు కోసం రూ.5 లక్షల నిధులు కేటాయించారు. అయినప్పటికీ గేటు వాల్ మరమ్మత్తులు ఇప్పటి వరకు చేపట్టలేదు. అధికారుల నిర్లక్ష్యంతో మిషన్ భగీరథ నీరు వథాగా బావిలోకి వస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే గేటువాల్వ్ మరమ్మతు పనులు చేపట్టి అందరికీ తాగునీరు అందేలా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.



ముగిసిన కేయూ గ్రంథాలయ విద్యార్థుల శిక్షణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసు రోడ్డు కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ అధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయ శాస్త్ర విభాగం ఎంఎల్ఐఎస్సి విద్యార్థుల కోసం కళాశాల గ్రంథాలయంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసినట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల లైబ్రరీ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.శ్రీలత మాట్లాడుతూ గ్రంథ పాలకుల వత్తి ఉన్నతమైందన్నారు. ఈ శిక్షణలో గ్రంథాలయాల గురించి పూర్తి ఆచరణాత్మక పరిజ్ఞానం తెలుసుకోవాలని తద్వారా గ్రంథాలయ వత్తిలో రాణించాలని సూచించారు. కళాశాల గ్రంథాలయంలో అత్యాధునికమైన సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇందులో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో శాస్త్రవేత్తలుగా స్థిరపడ్డారని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ కే.ఇంద్రసేనారెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కళాశాల గ్రంథాలయంలో అందించే సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులకు టెక్నికల్ సెక్షన్, స్టాక్ ఏరియా, రిఫరెన్స్ సెక్షన్, సర్కులేషన్ సెక్షన్, గ్రంథాలయ వర్గీకరణ, పుస్తకాల అమరిక, డిజిటల్ లైబ్రరీ, రిమోట్ యాక్సిసింగ్ జరిగే విషయాలపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ, కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మి కాంతారావు, కిట్స్ కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ అడిషనల్ సెక్రెటరీ, వి.సతీష్ కుమార్ కేయూ గ్రంథాలయ విద్యార్థుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు సెంట్రల్ లైబ్రరీ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇసిఐ విభాగాధిపతి, ప్రొఫెసర్ కె.శివాని, అసోసియేట్ ప్రొఫెసర్లు, డాక్టర్ ఎం.రాజు, ఇ.సురేష్, లైబ్రరీ సిబ్బంది, అసిస్టెంట్ లైబ్రేరియన్, ఎం.నిరంజన్, డాక్టర్ ఎం.అరుణ్ కుమార్, పి. సుమలత, టి.రాజు, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, ప్రజా సంబంధాల అధికారి, డాక్టర్ డి.ప్రభాకరాచారితో పాటు ఈ శిక్షణలో 20 మంది కాకతీయ విశ్వవిద్యాలయం ఎంఎల్ఐఎస్సి గ్రంథాలయ శాస్త్ర విభాగం విద్యార్థులు పాఠ్య ప్రణాళికలో భాగంగా పాల్గొన్నారు.



ప్రజల తరపున కొట్లాడుతాం.. కేసులను ఎదురుకుంటాం

రాష్ట్రానికి హోంశాఖ మంత్రి లేకపోవడం దురదష్టకరం

లా అండ్ ఆర్డర్ కొంతమంది అసమర్ధ పోలీస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వడమే

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ప్రజలకు అన్యాయం జరిగితే ప్రజల తరపున కొట్లా డుతామని, ఎన్ని కేసులనైనా ఎదురు కుంటామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. లా అండ్ ఆర్డర్ కొంతమంది అసమర్ధ పోలీస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వడమేనని, రాష్ట్రానికి హోంశాఖ మంత్రి లేకపోవడం దురదష్టకరమన్నారు. చెన్నారావుపేట మండలంలో జరిగిన 16చింతలతండా ఉదంతం దారుణమన్నారు. పోలీసులు కూడా సరైన చర్యలు తీసుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, నాగూర్ల వెంకన్న, పులి రజనీకాంత్, బైరుపాక ప్రశాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.



గానకోకిల పురస్కారానికి పిట్ట భవాని ఎంపిక

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ గాయకురాలు, తెలంగాణ ఉద్యమంలో కాళ్లకు గజ్జెలు కట్టి భుజాన గొంగడి వేసి ఉద్యమ పాటలతో అనేక వేదికల మీద ధూంధాంలో అనేక పాటలు వినిపించిన కళాకారిని పిట్ట భవానికి "ఉద్యమ గానకోకిల" పురస్కారముకు ఎంపిక చేసినట్లు ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూవెంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీన కరీంనగర్ ప్రెస్ భవన్ లో జరిగే సమావేశంలో తెలంగాణ ఉద్యమ గాయకులకు సన్మానం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గాయకురాలుగా పిట్ట భవాని ఎన్నో పాటలు పాడుతూ ఎంతో పేరు గడించారని, అందుకే ఆమెకు ఈ పురస్కారాణికి ఎంపిక చేశామని తెలిపారు. ఈ పురస్కారం ఎంపికకు సహకరించిన చంద్రశేఖర్ యాదవ్ కి, ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ లకి పిట్ట భవాని కతజ్ఞతలు తెలిపారు. ఆమెకు ఈ అవార్డు రావడంపై పలువురు ప్రజా ప్రతినిధులు, ఆత్మీయ మిత్రులు అభినందనలు తెలిపారు.



భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత

టాస్క్‌ఫోర్స్, పోలీసుల ఆకస్మిక దాడులు

నవతెలంగాణ-నడికూడ

టాస్క్‌ఫోర్స్, పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించి భారీ స్థాయిలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.9 లక్షల 50వేల విలువ గల 360 క్వింటాళ్ల బియ్యం, ఒక డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం పేదల కోసం ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని కొందరు అక్రమార్కులు ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, బియ్యం భారిగా నిల్వ ఉంచినట్టు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు తెలిపారు. అరెస్టు అయిన వారిలో నడికూడ మండలం బుడగ జంగాలకాలనీకి చెందిన తూర్పాటి ఐలయ్య, చర్లపల్లి గ్రామానికి చెందిన బండి శంకర్, అదే గ్రామానికి చెందిన బండి కుమార్, కామారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి మధూకర్‌రెడ్డి ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఈ దాడులలో టాస్క్ఫోర్స్ ఏసిపి మధుసూదన్, ఇన్స్పెక్టర్ ఎస్.రవికుమార్, ఎస్.ఐ నిస్సార్ పాషా, ఏఎస్సై పివిరావు, హెడ్ కానిస్టేబుల్ కష్ణ, కానిస్టేబుల్ నవీన్, అంజయ్య, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గిద్దెమారి రాజు, సంఘాల థామస్, సాధోనిపల్లికి చెందిన ముత్యం రాజులను శుక్రవారం మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాట్రపల్లిలో బొమ్మకంటి వెంకటేష్, జీడిమడ్ల విమల, పిట్టల శ్రీనివాస్, సాధోనిపల్లి లో మిట్టపల్లి చిన్న రమేష్, రాజుపల్లిలో మాదారపు మలహల్‌రావు ఇటీవల అనారోగ్యాలతో బాధపడుతూ మరణించగా, మాజీ స్పీకర్ మధుసూదనచారి సందర్శించి వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచు ఒంటేరు వనమ్మ వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ అజ్మీరా జోయ్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కేగౌస్, నాయకులు బిక్షపతి, భాస్కర్, జనార్ధన్, ప్రసాద్, ఎలీషా, శాంతి కుమార్, మొగిలి, శ్రీనివాస్, చంద్రమౌళి పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ-సుబేదారి

సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో ఎంఏ తెలుగు సీట్ సాధించిన యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు అఖిల, శ్రావణ్‌ను శుక్రవారం ప్రిన్సిపాల్ ఆచార్య జ్యోతి, కేయూ పాలకమండలి సభ్యులు, ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగం శాఖాధిపతి డాక్టర్ చిర్ర రాజు గౌడ్ అభినందించారు. సుబేదారి ఆర్ట్స్ కాలేజ్‌లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందనల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి మాట్లాడుతూ తెలుగు విభాగం నుండి ప్రతి సంవత్సరం ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు యం.ఏతెలుగు సెంట్రల్ యూనివర్సిటీలో సీట్లు సాధించడం చాలా అభినందనీయం వారికి పాఠాలు బోధించి మంచి మార్గదర్శకాన్ని ఇచ్చిన తెలుగు తెలుగు శాఖఅధిపతి డాక్టర్ చిర్ర రాజుగౌడ్ అధ్యాపకులు లింగయ్య, సదాశివ్, ప్రవీణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



పంటల పొలాలకు వెళ్లే దారిలో ముళ్లపొదలు తొలగింపు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నార్లపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి రాజయ్య ఆధ్వర్యంలో గ్రామ శివారులోని కోమటికుంట కట్టకు వ్యవసాయ భూముల దగ్గరకు వెళ్లడానికి చెట్ల పొదలు ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతుండగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో స్వచ్ఛందంగా జేసీబీ తెప్పించి జెంగిలి కటింగ్ చేయించారు.వ్యవసాయ బావుల వద్దకు వెళ్లడానికి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్ద బోయిన రవీందర్, నడికుడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ గౌరవ ముఖ్య సలహాదారులు శనిగరపు వీరేశలింగం, బండ అశోక్, బండ శివ, భోగి మల్లేష్, శనిగరపు సుదర్శన్, శనిగర శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



'జంగా'కు ఎమ్మెల్యే నాగరాజు శుభాకాంక్షలు

నవతెలంగాణ-నయీమ్ నగర్

హైదరాబాద్ బషీరాబాగ్‌లోని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఆఫీస్‌లో ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జంగా రాఘవరెడ్డికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు జంగా రాఘవరెడ్డి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గడ్డం విష్ణువర్ధన్, రిటైర్డ్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య అచ్యుత్ పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : జంగా తెలంగాణ ఆయిల్ సీడ్స్ అండ్ గ్రవర్స్ ఫెడ్ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి రాఘవరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



ముమ్మరంగా పారిశుధ్య పనులు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని ప్రధాన రోడ్ల వెంబడి పెరిగిన పిచ్చి మొక్కలను శుక్రవారం పంచాయతీ కార్యదర్శి మడకొండ రత్నాకర్ మల్టీ పర్పస్ సిబ్బందితో నరికి వేయించారు. మురికి కాల్వలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని సిబ్బందితో తొలగించారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు మెండుగా ఉన్నాయని, పారిశుద్ధ కార్యక్రమాలు ముమ్మురంగా చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ పక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ తెలిపారు.



ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేసి పదోన్నతి, బదిలీల ద్వారా వెళ్ళిన, నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్, అమ్మపాఠశాల కమిటీ చైర్మన్ దూడపాక రజిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో పదోన్నతులు,బదిలీలు సహజమని అన్నారు. ఎక్కడ పని చేసినా ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు కందుకూరి నర్సింహమూర్తి, రాచకొండ భాస్కర్, బదిలీపై వెళ్లిన మడిపోజు శ్రీదేవి, పరికి కోమల, బదిలీపై నూతనంగా పాఠశాలకు వచ్చిన కుమారస్వామి, దేవేంద్ర,జలేందర్, శ్రీధర్, స్వర్ణలతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, రమేష్, దాసరి చంద్రమౌళి, సిఆర్పి సతీష్, ఐఆర్ పి జ్యోతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణచిట్యాల

మండలంలోని నైన్‌పాక ప్రాథ మిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతయ్య మాట్లాడుతూ... ఉపాధ్యాయుల అంతిమ లక్ష్యం విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి సాధించడమేనని అన్నారు. పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు భాస్కర్, వసంత, అరుణ సాంబయ్య మాట్లాడుతూ పాఠశాలలో తమకు సహ కరించిన ప్రతి ఉపాధ్యాయునికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఏ అనిల్ గవాస్కర్, ఎండీ విక్రముద్దీన్, డి శ్యాంసుందర్, సీహెచ్ సదానందం ఎండీ హసీనా, సీఆర్పీ తిరుపతి, పాఠశాల చైర్‌పర్సన్ ఎండీ ఖైరున్నిసా మధ్యాహ్న భోజన కార్మికులు మల్లమ్మ, మధునమ్మ పాల్గొన్నారు.



జూకల్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో...

మండలంలోని జూకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లి వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగత వీడ్కోలు సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. బదిలీ పై వచ్చిన హిందీ ఉపాధ్యాయుడు రవీందర్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌తోపాటు, బదిలీ పై వెళ్లిన మాధవి, సాంబరాజును పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, మాజీ ఎంపీటీసీ జంబుల తిరుపతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ కావ్య, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ కమిట వారు ఘనంగా సత్కరించారు.

'ఐత ప్రకాష్‌రెడ్డి'ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఐత ప్రకాష్ రెడ్డిని మహాదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. గురువారం రాత్రి హైదరాబాద్‌లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, సహకార బ్యాంక్ చైర్మెన్ తిరపతిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కటకం అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మత్తిని ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం అశోక్, సింగల్ విండో మాజీ చైర్మన్ వామన్‌రావు, తాజా మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామెడీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అయిత ప్రకాష్‌రెడ్డి, అనిల్'కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా అయిత ప్రకాష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా అనిల్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం విధితమే. ఈ సందర్భంగా మంత్రి సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా...

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ఆరేండ్లుగా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయలేదని ఆరోపించారు. తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించాలని కోరారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాయి ప్రవీణ్, చందు, ఈశ్వర్, స్వామి, అభిరామ్, సాగర్, సుధీర్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం భూములివ్వం

- కలెక్టర్‌కు బాధిత రైతుల వినతి

నవతెలంగాణ-చిట్యాల

గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం తమకు ప్రభుత్వం నష్ట పరిహారం అంచనా వేయడంలో తీవ్ర అన్యాయం చేస్తుందని, తమ భూములు ఇవ్వమని బాధిత రైతులు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ భూములు రోడ్డు కింద పోతున్నాయని, ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారంతో వ్యవసాయ భూమి 10 గుంటలు కూడా రాదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము హైవే కోసం భూమి ఇవ్వలేమని చెప్పారు. తరతరాల నుండి వస్తున్నా భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నామని తెలిపారు ఈ భూమి పోతే తామెలా జీవించాలని అన్నారు. రోడ్డును గ్రీన్ హైవే నుండి బ్రౌన్ ఫీల్డ్ హైవే గా మార్చాలని కోరారు. లేదంటే పరిహారం ఎకరాకు రూ.10కోట్లుగానీ, టోల్ ఫీజ్‌లో 70శాతం గాని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బిల్లా సత్యనారాయణరెడ్డి, సర్వోత్తమ్‌రెడ్డి చెక్క నరసయ్య, మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి, దువ్వల సత్యం, తదితరులు పాల్గొన్నారు.



ఏఐటీయూసీ దీక్షలు @ 6వరోజు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

దేశవ్యాప్తంగా బొగ్గు గనుల వేలానికి నిరసనగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయం ఎదుట చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 6వ రోజు కొనసాగాయి. దీక్షలకు సీపీఐ భూపాలపల్లి పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ హాజరు కాగా ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, నూకల చంద్ర మౌళి, హాజరై దీక్షా శిబిరంలో కార్మికులకు దండలు వేసి దీక్షలను ప్రారంభించారు. సీపీఐ, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. జాతీయ సంపద అయిన బొగ్గు బ్లాక్‌లను ఆదాని, అంబానీలకు కట్టబెడుతూ పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ రామగుండం పర్యటనలో సింగరేణి ప్రైవేట్ పరం చేయనని ప్రలోభాలు పలికి మూడవ సారి అధికారంలోకి రాగానే సింగరేణి బ్లాకులను వేలం వేయడం అత్యంత దారుణమని అన్నారు. కేంద్రంలో బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బొగ్గు బ్లాకులను హైదరాబాదులోని వేలానికి పెట్టాడని ఆరోపించారు. గత ప్రభుత్వాల రాజకీయ జోక్యం వల్లనే సింగరేణి సంస్థ నిర్వీర్యమైందని అన్నారు. బీఆర్ఎస్‌కు పట్టిన గతే బీజేపీకి పడుతుం దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సం ఘాల నాయకులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, డిహెచ్‌పిఎస్ నాయకులు కాంతారావు, ఏ ఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరబోయిన వెంకటేష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పొన్నగంటి లావణ్య, పీకే రవికాంత్, ఎండి యాకూబ్ పాషా, ఒద్దులే సాకేత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అప్రకటిత విద్యుత్ కోతలు !

- రోజులో 4-5 గంటలు విద్యుత్ సరఫరా నిలిపివేత
- అవస్థలు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. కరెంట్ సరఫరా ఎక్కడ ఎప్పుడు నిలిచిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. మండలంలో విద్యుత్ మరమ్మతుల నిర్వహణ పనుల పేరుతో గంటల కొద్దీ కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నారు. రోజులో సుమారు 3 నుంచి 4 గంటపాటు విద్యుత్ కోతలు విధిస్తున్నారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో విపరీతమైన కరెంట్ కోతలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ముందస్తుగా సమాచారం లేకుండా రాత్రి,పగలు అనే తేడా లేకుండా అప్రకటిత కరెంట్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లో కరంట్ ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితితో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎండ కాలం మాదిగానే వానాకాలంలో కూడా విద్యుత్ కోతలు యధావిధిగా ఉన్నాయంటున్నారు.ఈదురు గాలులు, మెరుపులు,ఉరుములతో కూడిన వర్షాలు కురిసినప్పుడు విద్యుత్ సరపరా నిలిపివేయడం సహజమని, చిన్నపాటి చినుకులు, గాలి వీస్తే కరెంట్ తీయడమేమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ లైన్, సబ్ స్టేషన్ మరమ్మతు నిర్వహణ పేరుతో ఇష్టానుసారంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని పలువురు వాపోతున్నారు.



మరమ్మతుల కోసం అంతరాయం

విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్ల మరమ్మతు నిర్వహణ పనులు చేసేటప్పుడు తప్పా మిగతా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేదు. వర్షాలు పడుతున్న కార ణంగా అప్పుడప్పుడు విద్యుత్ సరఫరాలో అంతరా యం ఉంటుంది. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్న సమయంలో కూడా విద్యుత్ అంతరాయం తప్ప ఎప్పుడు కోతలు ఉండవు.

- విద్యుత్ ఏఈ, సంపత్‌యాదవ్

ఇష్టం వచ్చినట్టు కోతలు విధిస్తున్నారు :

ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్టుగా కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నారు.కరెంట్ ఎప్పుడు పోతుందో..ఎప్పుడు వస్తుందో అర్థం కావడం లేదు.అప్రకటిత విద్యుత్ కోతలతో ఇబ్బందులు తప్పడం లేదు.

-కోడీమ్యాల భాస్కం, తాడిచెర్ల గ్రామస్తుడు

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

కాళేశ్వరం ఎస్సై చక్రపాణి



నవతెలంగాణ-మహాదేవపూర్

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కాళేశ్వరం ఎస్సై చక్రపాణి అన్నారు. శుక్రవారం మండలంలోని కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూతన చట్టాలు, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి ఎస్సై వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని అన్నారు. విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. విద్యార్థులు మంచి ఆలోచనలతో చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం, సివిల్ సీఆర్పీ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి అజిత్‌కు రూ.1,00,000 విలువైన ఎల్ఓసీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో మంజూరైంది. సంబంధిత చెక్కును శుక్రవారం మంత్రి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుకు అందజేశారు.

కేటీకే ఓసీ-2లో కార్మికులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసి-2 గనిలో వివిధ విభాగాలు, గనులు, డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి ఆస్పత్రి వైద్యుల ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. కాంట్రాక్టు కార్మికులకు గని మేనేజర్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ హరి ప్రసాద్ సింగరేణి ఏరియా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్రాంరెడ్డి, సీనియర్ పిఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ - భూపాలపల్లి టౌన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ విద్యార్థి పరిషత్ భూపాలపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై విద్యార్థులతో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పుల రాజ్‌కుమార్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుస్థితి దయనీయంగా మారిందని అన్నారు. కనీస వసతులు లేవని అన్నారు. జిల్లా కేంద్రంలోని పాఠశాలలో బాలురకు టాయిలెట్ సౌకర్యం లేదని అన్నారు. 300 మంది విద్యార్థులకు ఒకే ఒక ఆంగ్ల ఉపాధ్యాయుడు ఉండడం బాధాకరమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే విద్యాశాఖ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తరుణ్ అఖిల్, అనూప్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సోషల్ ఆడిట్‌పై గ్రామసభలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని 17 గ్రామపంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ బృందం తనిఖీలు చేపడుతున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. 16వ విడత సోషల్ ఆడిట్ సమావేశం ఈనెల 16వ తేదీన ఉంటుందన్నారు. 13వ తేదీన లక్ష్మారెడ్డి పల్లి, కొండాపూర్, గొల్లపల్లి, వెంకటేశ్వర్లపల్లి, బుర్ర కాయలగూడెంలో గ్రామసభలు ఉంటాయన్నారు. 14వ తేదీన బసవరాజుపల్లి, గణపురం, పరుశురాంపల్లి, గాంధీనగర్, నగరంపల్లి, ధర్మారావుపేట, 15వ తేదీన చెల్పూర్, బుద్ధారం, మైలారం గ్రామాల్లో గ్రామసభలు ఉంటాయని అన్నారు.

నీరు లేక... సాగు చేయలేక



నవతెలంగాణ-మల్హర్‌రావు

చెరువులు, కుంటల్లో నీటి జాడ కరువైంది. దీంతో పంటలు సాగు చేపట్టిన రైతులు తలలు పట్టుకుంటున్నారు. వర్షం కురిస్తే దున్నకాలు చేపడుదామని అన్ని సిద్ధం చేసుకున్నారు. ముందు మురిపించిన వరుణుడి జాడే లేకపోవడంతో ఇప్పటి వరకు వరినాట్లు ప్రారంభించలేదు.

మల్హర్‌రావు మండలంలో 15 గ్రామాల్లో చెరువులు, కుంటలు మొత్తం 832 ఉన్నాయి. అలాగే కాపురం గ్రామంలో కాపురం చెరువు, ఎడ్లపల్లి గ్రామంలో బొగ్గుల వాగు ప్రాజెక్టు, రుద్రారం ఊర చెరువు, తాడిచెర్ల ఊర చెరువు, పెద్దతూండ్ల ఊరచెరువు తదితర చిన్నతరహా ప్రాజెక్టులు ఉన్నాయి. గతేడాది వర్షాలు పుష్కలంగా కురవడంతో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. ఆరుద్ర కార్తెలోనే నాట్లు వేసే పనులు ముమ్మరంగా కొనసాగాయి. కానీ, ఈసారి రోహిణి కార్తెలో వర్షాలు కురవడంతో రైతులు ముందుగానే పత్తి పంటను సాగు చేశారు. వరి నారుకు మృగశిర, ఆరుద్ర కార్తెలో నారు పోయగా మొలకెత్తాయి. నాటుకు సిద్ధమవుతున్న తరుణంలో వర్షాలు కురువకపోవడంతో ఆయకట్టు రైతులు దుక్కి దున్నకుండా చినుకు కోసం ఎదురుచూస్తున్నారు. బోరు బావుల్లో నీటి శాతం తగ్గిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో తేలికపాటి, మరి కొన్ని గ్రామాల్లో చిరు జల్లులు మాత్రమే కురిచి ఎక్కడ ఇంకా భారీ వర్షాలు కురవకపోడంతో ఈ సారి వ్యవసాయం కష్టమే అంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి పంట రక్షణ కోసం బోర్ బావులు ఉన్న రైతుల వద్ద నుంచి తడులు కడుతున్నారు. మండలంలో 15,500 ఎకరాలకు పైగా వరి సాగయ్యే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు.

వెలవెలబోతున్న చెరువులు...

వర్షాలు సకాలంలో ఉండకపోవడంతో మండలంలోని చెరువులు, కుంటలు,ప్రాజెక్టులు వేలవేలబోతున్నాయి. కాపురం చెరువులో నీరు లేక నెర్రెలు బారింది.గ్రామాల్లో ఊర చెరువుల పరిస్థితి ఇదే. నీరు లేక గ్రామాల్లో చెరువులు, కుంటలు బోసిపోతున్నాయి. ఆయా గ్రామాల ఆయకట్టు రైతులు చెరువులు, కుంటలు నిండితేనే వరి సాగు చేస్తారు. కానీ, ప్రస్తుతం నారు పోసిన రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.

వానొస్తేనే దున్నకాలు : లక్ష్మన్, రైతు

కాపురం చెరువు ఆయకట్టు కింద రెండెకరాల పొలం ఉంది. గత 20 రోజుల క్రితమే నారు పోశాను. కానీ, ఇప్పటి వరకు భారీ వర్షం పడకపోవడంతో పొలం దున్నలేదు. వానలొస్తేనే పొలం దుక్కులు సాధ్యమవుతుంది. వర్షాలు ఇలాగే ఉంటే పోసిన నారి ముదిరిపోయి నష్టం జరుగుతుంది.



క్షేత్ర స్థాయి పర్యవేక్షణ : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

అధికారులు గ్రామీణ ప్రాంతాలలోని కార్యకలాపాలు సక్రమంగా నిర్వర్తించేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామ ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, పంచాయతీ సెక్రటరీలతో గ్రామస్థాయి కార్యకలాపాలపై సమీక్షించారు. మహిళ శక్తి పథకం, వన మహోత్సవం, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ తీరు, మధ్యాహ్న భోజన పథకం, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత వంటి గ్రామీణ కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పాడిపరిశ్రమ లోని వారికి పాడిగేదెలు, ఆయా రంగాలలో ఆసక్తి ఉన్నవారికి యూనిట్ల స్థాపనకు ప్రోత్సహించాలన్నారు. గతంలో నాటిన మొక్కల ప్రగతిని అడిగి తెలుసుకుంటూ ప్రణాళిక రూపొందించుకుని నర్సరీలను పర్యవేక్షించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి బాలలలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలని, గ్రామాలలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. నీటి ట్యాంక్ లను క్లోరినేషన్ చేయించాలన్నారు. గతంలో డెంగ్యూ, మలేరియా జ్వరాలు వచ్చిన ప్రాంతాలపై దృష్టి పెట్టి నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం ఫ్రైడే, డ్రైడే, కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జెడ్పి సీఈవో అనిల్ కుమార్, డిఆర్డిఏ పీడీ మొగులప్ప జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శన

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నవాబుపేట, కళ్లెం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. పాఠశాలలు పరిస్థితి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీఓ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు మాజీ ఎంపీటీసీ దంపతుల రాజీనామా

నవతెలంగాణ-పాలకుర్తి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు బీఆర్ఎస్ మండల నాయకులు చేసిన మోసాలకు బీఆర్ఎస్ పార్టీకి, శాశ్వత సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని మండలంలోని వావిలాల తాజా మాజీ ఎంపీటీసీ దంపతులు నల్లపు మౌనిక అశోక్ లు తెలిపారు. శుక్రవారం రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దయాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడు ఫార్మేషన్ రోడ్డు పోయమని చెప్పి సుమారు పది లక్షల వరకు పెట్టుబడులు పెట్టి నష్టపోయానని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ఖర్చులు పెట్టుకున్నప్పటికీ కనీసం గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నమ్మిన వాళ్లను మోసం చేయడం బీఆర్ఎస్ పార్టీ నైజం అని అన్నారు. రాజీనామాను ఆమోదించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు.



'బలి..బలి.. బలి.. బొబ్బలి' బోనాల పాట చిత్రీకరణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ జెఎస్‌కే ట్యూన్స్ యూట్యూబ్ చానెల్ ఆధ్వర్యంలో శుక్రవారం 'బలి బలి బలి బొబ్బలి' బోనాల పాటను బచ్చన్నపేట ఎల్లమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో శుక్రవారం చిత్రీకరించారు. జెఎస్కే ట్యూన్స్ అధినేత కవి, సంగీత దర్శకులు చిలుమోజు సాయికిరణ్ రచించి స్వరపరిచి ప్రఖ్యాత గాయనీ అనుషాతో పాడించారు. ఈ పాటకు దర్శకత్వం పన్నీరు విజయం, కొరియోగ్రాఫర్ బిఎస్కే చిన్న, డిఒపి ప్రవీణ్ బుజ్జి, నటీ నటులు బబ్లూ జాన్, భూమిక,కిరణ్ కుమార్, సుజాత, రవళి, ఝాన్సీ, సాత్విక, వర్షఆలయ పూజారి చంద్రశేఖర్ ఉన్నారు. ఈ సందర్భంగా కవులు కళాకారుల ఐక్యవేదిక జి కృష్ణ, జనగామ రచయితల సంఘం అయిలా సోమనర్సింహచారి, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్ పాల్గొని వీడియో చిత్రీకరణ ప్రారంభించారు. త్వరలోనే ఈపాట విడుదల చేస్తామని పాట నిర్వహకులు చిలుమోజు సాయికిరణ్ తెలిపారు.

బస్సు పునరుద్ధరణ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

జనగామ డిపో బస్సు ఉదయం జనగామ నుండి తిరుమలగిరి వర్ధన్నపేటకు తిరిగి హైదరాబాద్‌కు గత ఐదు సంవత్సరాలుగా బస్సు సర్వీస్ ఉంది. అనివార్య కారణాలవల్ల సర్వీసులు నిలిచిపోయాయి. గత రెండు రోజులు క్రితం స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో తిరిగి ప్రారంభించినట్లు తిరుమలగిరి మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య శుక్రవారం తెలిపారు. మారుమూల ప్రాంతాలుగా ఉన్న గోపాలపురం, సూరారం, తిరుమలగిరి , తిరువెన్ను వంటి గ్రామాలకు ఉదయం సాయంత్రం రెండు ట్రిప్పులు రావడం సౌకర్యంగా ఉంటుందని వారు తెలిపారు.



ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన కొమ్మూరి

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నాగరిగారి ప్రీతంను శుక్రవారం డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించారు. కొమ్మూరి వెంట జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'అర్చన'కు డాక్టరేట్

నవతెలంగాణ-మహదేవపూర్

మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం మాడుగుల బాపు శర్మ కూతురు అర్చనకు డాక్టరెట్ అందజేశారు. మనం ఫౌండేషన్ నైజీరియా మెయిన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో డాక్టరేట్ పట్టా అందిచినట్టు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చక్రవర్తి తెలిపారు శుక్రవారం హైదరాబాదులో ప్రముఖ సినిమా యాక్టర్ సుమన్ ప్రముఖ రాజకీయ నాయకుడు వేణుగోపాలచారి ఆధ్వర్యంలో పట్టా అందుకున్నట్టు అర్చన తెలిపారు.

ఇంటర్‌లో ఫెయిల్ అయ్యాయని.. మనస్థాపంతో విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం పరీక్షలో ఫెయిల్ అయ్యాయని మనస్తాపం చెంది విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పడమటి కేశవపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కేశవపూర్‌కు చెందిన గిద్దెల బాలయ్య కుమారుడు గణేష్(20) ఇంటర్ చదివాడు. కొన్ని రోజులుగా ఇంటర్ ఫెయిల్ అయ్యాయనని బాధపడుతూ, శుక్రవారం ఇంటినుండి బయటకు వెళ్లి వారి వ్యవసాయ భూమి పక్కన మెనిబావి గుట్ట పై చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

నవతెలంగాణ-జనగామ



రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేసి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జనగామ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం విద్యార్థులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయా కళాశాల విద్యార్థులు జిల్లా కేంద్రంలో ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు తరలివచ్చారు. కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద బయట నుంచి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మాభిక్షం పాల్గొని మాట్లాడుతూ గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఫీజులు ప్రభుత్వం చెల్లించడం లేదు అన్నారు. రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు అని తెలిపారు. వారికి సంవత్సరానికి రూ.3000 కోట్లు అవసరం అవుతాయని, కానీ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. 2019- 2020లో రూ.800 కోట్లు, 2020-2021లో రూ.2356 కోట్లు, ఇప్పటివరకు మొత్తంగా రూ.8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు ప్రభుత్వం టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి రూపాయి విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదని అన్నారు. ఉన్నత చదువులకు వెళ్లాలనే విద్యార్థుల తల్లిదండ్రులు సర్టిఫికెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి నెలకొందన్నారు. అకడమిక్ ఇయర్ ప్రారంభంలోనే విద్యార్థుల నుండి దరఖాస్తులు తీసుకోని ప్రభుత్వం పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. పరిశీలనలో అర్హులు అని తెలితే ముందే 25శాతం చెల్లించాలన్నారు. అకడమిక్ ఇయర్ మధ్యలో 50 శాతం, మిగిలిన ఫీజులు సంవత్సరం చివర్లో చెల్లించాలని కోరారు. కానీ ఈ నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వాలు పాటించడం లేదు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హై స్కూల్స్‌లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. లేదంటే అన్ని జిల్లా కేంద్రాలలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్, జిల్లా నాయకులు యాకాన్న రాథోడ్ , దాసగానీ సుమా, పొదల లవకుమర్, ఆర్యా శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలా వన మహోత్సవం

పాలిటెక్నిక్‌ను ఇంజినీరింగ్ కళాశాల చేస్తా....
కోటి మొక్కలు నాటి జిల్లాను ముందుంచాలి
ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం ఉద్యమంలా కొనసాగించాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. శుక్రవారం 75వ వనమహోత్సవం మండలంలోని శివుని పల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమంను ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వానా భాషా షేక్, ఇతర శాఖల అధికారులతో కలిసి మొక్కల్ని నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జనగామ, స్టేషన్ ఘనపూర్ చేర్యాల ప్రాంతాలు ఒకప్పటి ఉమ్మడి జిల్లాలో తీవ్రమైన కరువు, కాటకాలతో ప్రజలు ఇబ్బందులు పడే వారిని తద్వారా పొట్ట చేత పట్టుకొని వలసలు వెళ్లేవారని గుర్తు చేశారు. దేవాదుల అనంతరం కొంతలో మేలు జరిగి, వ్యవసాయ దిగుబడి పెరిగిందని పంటల విస్తీర్ణం కూడా జిల్లాలో పెరిగిందని అన్నారు. ఈ వానాకాలంలోనే 26 లక్షల మొక్కలు నాటడం అంచనాగా అధికారులు చెప్పినప్పటికీ రాష్ట్రంలో కనీసం పదవ స్థానంలో ఉంచే విధంగా ఈ ప్రాంతంలో కోటికి పైగా మొక్కలను నాటాలని ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. అటవీ, విద్యాశాఖ అధికారులతో సమీక్షించి జిల్లా కలెక్టర్, ఈజీఎస్ నిధులతో పెద్ద ఎత్తున చేయవచ్చని తెలిపారు. పెద్ద ఎత్తున యుద్ధ ప్రాతిపదికన జిల్లాలో మొక్కలు పెంచే కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని అన్నారు. గ్రీన్ కార్పెట్ దిశలో రాష్ట్రంలో చివరి స్థానంలో జనగామ ఉన్నదని కనీసం పదవ స్థానానికి తీసుకెళ్లేందుకు అధికారులు ప్రజలు పాటుపడాలని అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో రెండు విభాగాలు మాత్రమే విద్యార్థులకు అందు బాటులో ఉన్నాయని, మరికొన్ని విభాగాలు అవకాశమిస్తే తప్పకుండా ప్రణాళిక విధంగా అదనపు విభాగాలను ఏర్పాటు చేసే దిశగా తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా మార్చేందుకు కృషి చేస్తానని అన్నారు. గతంలో కడియం ఫౌండేషన్ తరపున బ్యాక్ టు స్కూల్ విద్యార్థులకు తోడ్పాటు అందించే వారమని తెలిపారు. జనగామ జిల్లా వాసి వనజీవి రామయ్య, 70 ఎకరాల భూమిని అడవి చేసిన వ్యక్తి దుశ్చర్ల సత్యనారాయణను స్ఫూర్తిగా తీసుకొని మొక్కలు నాటాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వానా భాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి లావణ్య, డీఆర్డీఓ మొగులప్ప, డీపీఓ అనిల్ కుమార్, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, ప్రిన్సిపాల్ పోచయ్య, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఈఈ చంద్రశేఖర్, ఎంపీడీఓ ఉమాదేవి, డిఎల్పీఓ వెంకట ప్రసాద్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ప్రత్యేకాధికారి కొండల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో...

'డబుల్' ఇండ్లను ఆక్రమించుకున్న పేదలు

నవతెలంగాణ-పాలకుర్తి





వారం రోజుల్లో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో గత వారం రోజుల క్రితం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకున్న పేదలు స్వచ్ఛందంగా ఖాళీ చేశారు. వారం రోజులు పూర్తయినప్పటికీ అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు మండలంలోని గూడూరులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకున్నారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ పి శ్రీనివాస్, పాలకుర్తి ఎస్సై మోడం సాయి ప్రసన్నకుమార్ గూడూరు గ్రామానికి చేరుకున్నారు. పేదలు ఆక్రమించుకున్న ఇండ్లను ఖాళీ చేయాలని కోరడంతో ఇండ్లను ఖాళీ చేసే ప్రసక్తే లేదని పేదలు అధికారులకు తేల్చి చెప్పారు. దీంతో అధికారులకు పేదలకు మధ్య వాగ్ వివాదం జరిగింది. 15 రోజుల్లోగా అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని తహసిల్దార్ పి శ్రీనివాస్ ఇల ఆక్రమించుకున్న పేదలకు భరోసా కల్పించడంతో పేదలు ఇండ్లను ఖాళీ చేశారు.


15 రోజుల్లోగా కేటాయించకుంటే ఆక్రమించుకుంటాం : సీపీఐ(ఎం)

15 రోజుల్లోగా అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకుంటే సిపిఎం ఆధ్వర్యంలో పేదలను సమీకరించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకుంటామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. సీపీఐ(ఎం) నాయకులు సోమసత్యం, బెల్లి సంపత్, బీఆర్ఎస్ నాయకులు చిక్కుడు రాములుతో కలిసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. కనీసం ఉండడానికి ఇల్లు లేని పేదలు గతంలో పేదలు మూడు దపాలుగా ఆక్రమించుకున్నారని అన్నారు. పేదలకు ఇండ్ల కేటాయింపులో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్నా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయడం లేదని అన్నారు. మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు కేటాయించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గూడూరు పేదలకు తమ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ శరత్ చంద్ర, ఆర్ ఐ రాకేష్ తో పాటు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

విద్యుద్ఘాతంతో ప్రయివేటు కార్మికుడు మృతి

నవతెలంగాణ-లింగాలఘణపురం









విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ఘాతానికి గురై ఓ నిండు ప్రాణం బలి కావడంతో తీవ్ర ఆగ్రహం గురైన గ్రామస్తులు విద్యుత్ అధికారులపై దాడికి పాల్పడ్డ సంఘటన శుక్రవారం మండలం లోని వనపర్తి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యుత్ లోపాన్ని సరిచేసేందుకు పోల్ పైకి ఎక్కిన కుక్కల మల్లేశం(40) అనే ఓ ప్రైవేట్ కార్మికుడు గ్రామంలో ఒక ఏరియాకు రాత్రి నుంచి విద్యుత్ సరఫరా లేక పోవడంతో సరిచేసేందుకు వెళ్లాడు. నేలపోగుల ఫీడర్‌లో ఎల్‌సి కోసం విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. విద్యుత్ సరఫరాలో లోపాన్ని సరి చేస్తుండగా స్తంభాలపై మరో ఫీడర్‌కు మర్రితండా నుంచి విద్యుత్ సరఫరా చేశారు. అక్కడ రెండు ఫీడర్‌ల కరెంటు ఉండడంతో గ్రామానికి చెందిన ప్రైవేటు కార్మికుడు విద్యుద్ఘాతానికి గురై మృతిచెందాడు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. విద్యుత్ అధికారులతో సంప్రదింపులు జరిపి భాదిత కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కాగా ఎల్‌సేలు తీసుకోవడంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కరెంటు షాక్ కు గురై పోల్ పైనే విద్యుద్ఘాతంతో మృతిచెందాడని, గతంలో కూడా అధికా రుల నిర్లక్ష్యం వల్ల ఒకరు చనిపోయారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏడీఈ, ఏఈల వాహనం పై దాడి చేసి ధ్వంసం చేశారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉధృత వాతావరణం నెలకొంది. ఏసీపి, సిఐలు, ఎస్ ఐలు వచ్చి శాంతి భద్రతలు చేపట్టారు.



చిల్పూర్ మండలాన్ని

ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

నూతనంగా ఏర్పడిన చిల్పూర్ మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండలంలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ద్వారా 74 మంది లబ్ధిదారులకు రూ. 74లక్షల 8వేల 584 విలువైన చెక్కులు, 26 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 7లక్షల 27 వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ముఖ్యంగా పల్లగుట్ట జాతీయ ప్రజల రహదారి నుంచి గార్లగడ్డ తండా, మల్లన గండి ప్రాజెక్టు వరకు డబల్ రోడ్డు, వెంకటేశ్వర పల్లి చిల్పూర్ గుట్ట తోరణం నుండి చిల్పూర్ మండల కేంద్రం మీదుగా వెంకటాద్రి పేట వరకు డబల్ రోడ్డు, మండల కాంప్లెక్స్ (అన్ని ప్రభుత్వ కార్యాలయాల సముదాయం), చిల్పూర్ గుట్ట దేవాలయ అభివృద్ధికి రూ. 10కోట్లతో రానున్న రోజుల్లో పనులు జరిగేలా చూస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ఆగస్టు 15లోపు రూ. 2 లక్షల రుణమాఫీ చేయబోతున్నారని పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన అక్కసుతో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై లేని పోనీ ఆరోపణలు చేస్తుందని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వాల్మీడీ గ్రామానికి చెందిన పిట్టల లక్ష్మయ్య(55) ఈనెల 9న పురుగుల మందు తాగడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ కు తరలించారని, చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడని ఎస్సై మోడల్ సాయి ప్రసన్నకుమార్ తెలిపారు. మృతుడికి కుమార్తె వివాహం సందర్భంగా అయినా అప్పులతో పాటు ఇతర హక్కుల కారణంగా మద్యానికి బానిసై పురుగుల మందు తాగాడని తెలిపారు. మృతుడి కుమారుడు రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు కన్నీటి వీడ్కోలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని రామచంద్రపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కేశమ్మోహన్ రాజు, ఉషారాణి ఇటీవల బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లారు వారు ఆ పాఠశాలకు చేసిన సేవలకు విద్యార్థులు, వారి కూడా తల్లిదండ్రులందరూ పాఠశాల నుంచి వెళ్ళొద్దని కన్నీటితో శుక్రవారం వీడ్కోలు పలికారు. మళ్ళీ ఇదే పాఠశాలకు మీరు రావాలని ఇక్కడే ఉండాలని కోరారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఉపాధ్యాయుల శమ్మోహన్ రాజు పాఠశాలకు 10వేల రూపాయల విరాళం ఇచ్చారు. విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. మండల నోడల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కనకయ్య, పిఆర్‌టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, తదితరులు కలిసి బదిలీ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు

మిత్ర ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

ఐటీశాఖ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా హైదరాబాదులో శుక్రవారం మిత్ర ఫౌండేషన్ లోగో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ వివిధ మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్‌కు మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ముత్తారం మాజీ జెడ్పిటిసి జగన్మోహన్‌రావు, కాటారం నాయకులు బండం వసంత రెడ్డి, నాయిని శ్రీనివాస్, మల్హర్‌రావు మండల నాయకులు జంగిడి శ్రీనివాస్, మహా ముత్తారం నాయకులు పాల్గొన్నారు.

పోడు సమస్యలు పరిష్కరించాలని మంత్రి సీతక్కకు వినతి

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ కొంగర గిద్ద, నేలవంచ, దొరవారి తిమ్మాపురం ఏజెన్సీ గ్రామాల్లో కొత్త పోడు భూముల్లో విద్యుత్ సమస్యతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి సీతక్కకు కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో మట్టెవాడ గిరిజనులు వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు వాస వీరస్వామి, రేగ వెంకటేశ్వర్లు, మూతి రమేష్, మూతి పాపారావు, పెనుక అశోక్, వెనుక మహేందర్ పాల్గొన్నారు

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వివేకానంద సెంటర్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సదర్భంగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. కలెక్టరేట్‌లో ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, గండసిరి జ్యోతి బసు, బానోత్ సింహాద్రి, వీరెందర్, గుండ్ల రాకేష్,కాళ్యాణ్,వంశీ , సంజు, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి దనసరి సీతక్క

నవతెలంగాణ-గంగారం



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి దనసరి సీతక్క అన్నారు. శుక్రవారం కొత్తగూడెం మండల కేంద్రంలో ప్రజా దర్బార్(గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజల నుండి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాలోని రెండు మండలాలు గంగారం, కొత్తగూడలాల ప్రజల సౌకర్యార్థం ప్రతీ 15 రోజులకు ఒక సారి ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. జిల్లాలో నూతన అధికారులు వచ్చిన తర్వాత మొదటిసారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే అధికారులు ఇక్కడి ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని, వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే వారికి సహాయం అందించాలని అన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సానిటేషన్, వైద్య ఆరోగ్యశాఖ, విద్య ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి ఫలాలను వారికి అందించాలని అన్నారు. వారి జీవన ప్రమాణాలను పెంచాలని చెప్పారు, అనంతరం పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్, వైద్య ఆరోగ్యశాఖ, రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ, విద్య వ్యవసాయం, హార్టికల్చర్, పామ్ ఆయిల్, అటవీ, మిషన్ భగీరథ, శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎలాంటి జాప్యం లేకుండా పనులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, క్రమం తప్పకుండా గ్రామాల్లోని వాటర్ ట్యాంకులు క్లీనింగ్ చేపించాలన్నారు. వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి పండించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్‌పై యువత దృష్టి మరలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాటి నివారణకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, డీఎఫ్ఓ బత్తుల విశాల్ ఆర్డిఓ అలివేలు, గంగారం, కొత్తగూడ జెడ్పీటీసీలు పుష్పలత, రమ, జెడ్పీ సీఈవో నర్మద, డీపీఓ హరిప్రసాద్, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

15నుండి 19 వరకు అంగన్‌వాడీల ధర్నాలు

జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ

నవతెలంగాణ- మరిపెడ



రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో 15 నుండి 19 వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు ధర్నాలకు వెళుతున్నామని జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ తెలిపారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీఓకు అనుమతి ఇవ్వాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంపూర్ణ మాట్లాడుతూ... గత ఎన్నికల్లో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారని తెలిపారు. గత సమ్మె కాలం నాటి జీతాలు కూడా చెల్లించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీల అమలు కోసం మరోసారి పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, నాయకురాలు జై ఉమారాణి, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో 15 కుటుంబాల చేరిక

కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని కొత్తపేట, గంధంపల్లి గ్రామాలలో బీఆర్ఎస్‌కు చెందిన చల్లా రవి, పెనుగొండ జగన్, చల్లా ఉపేందర్ కుటుంబాలతో పాటు మరో పదిహేను కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య వారికి పార్టీ కండువా కప్పి స్వయంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో కష్టపడి పనిచేసిన వారికి ఎటువంటి న్యాయం జరగలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న ప్రజా పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ చల్ల సురేష్, నాయకులు పెనుగొండ పుల్లయ్య, బొమ్మకంటి రాంబాబు, కొల్లిపాక రవి, పసుపులేటి సతీష్, బానోతు రాజు, చల్ల వెంకన్న, బత్తుల రమేష్, పెనుగొండ సన్నీ, చల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాగరాజును కఠినంగా శిక్షించాలి : గిరిజన సంఘం

నవతెలంగాణ-గార్ల



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం 16 చింతల తండా గ్రామంలో గిరిజన దంపతులను అతి కిరాతకంగా దాడి చేసి చంపిన ఉన్మాది నాగరాజు ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరి నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన దంపతులను హత్యచేసిన నాగరాజును ఎన్ కౌంటర్ చేయాలని, గిరిజన దంపతుల కుటుంబానికి న్యాయం చేయాలని టీజీఎస్ ఆధ్వర్యంలో స్థానిక డోర్నకల్ రోడ్డు కూడలిలో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ పేరుతో యువతి తల్లిదండ్రులు శ్రీనివాస్-సుగుణ దంపతులను అర్థరాత్రి అత్యంత పాశావికంగా వేట కొడవలి తో దాడి చేసి దంపతులను హత్య చేయడం దుర్మార్గమని ఆందోళన వ్యక్తం చేశారు. దాడిని అడ్డుకునేందుకు యత్నించిన వారి కూతురు, కుమారుడిని సైతం తీవ్రంగా గాయపరచగా ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రేమ పేరుతో గిరిజన దంపతులను హత్య చేసిన ఉన్మాది నాగరాజు ను కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన దంపతుల కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు. తొర్రూర్ మండలంలో గిరిజన సంఘం నాయకుడిని అక్రమంగా అరెస్టు చేసి, చేయి చేసుకున్న ఎస్సై ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో నాయకులు సంఘం మండల అధ్యక్షులు మాళోత్ శాంతి కుమార్, నాయ కులు ఆర్.వీరన్న, ఎల్.శ్రీను, ఆర్.రాజేష్, వెంకన్న, లక్ష్మీ, గంసి, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'



నవతెలంగాణ-గూడూరు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో వీరస్వామి, అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి యమున అన్నారు. శుక్రవారం మండలంలోని భూపతిపేట గ్రామ పంచాయతీ కారంపోడి తండాలో ఎంపీడీవో, వైద్య అధికారి వైద్య బృందం సందర్శించింది. అనంతరం తండాలోని వీధుల్లో పర్యటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టాలని సూచించారు.

కారంపాడి తండాలో వైద్య శిబిరం

భూపతిపేట గ్రామపంచాయతీ పరిధిలో కారంపొడి తండాలో అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. 37 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి నలుగురు జ్వర బాధి తుల రక్త నమూనాలు సేకరించి టి హబ్‌కు పంపారు ఇంటింటి ఫీవర్ సర్వేతోపాటు డ్రైడే నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారిని సూచించారు. ఎంసిహెచ్ఎస్ వైద్యులు దేవేందర్, ఎంఎల్‌హెచ్ పి ఎస్ విశాల, హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, లాలు, నరేందర్ రెడ్డి, ఏఎన్ఎం స్రవంతి, స్టాఫ్ నర్స్ రజిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండ వెంకటరాములు సేవలు మరువలేనివి

సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు టి విశ్వేశ్వరరావు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

సీపీఐ సీనియర్ నాయకులు అమలాపురం గ్రామ పార్టీ సీనియర్ నాయకులు గుండా వెంకటరాములు సేవలు మరువలేనివని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన భౌతికదేహంపై పూలమాలేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వెంకట రాములు అకాల మరణం పార్టీ కి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు యాదగిరి, మాజీ సర్పంచులు గూడెం ఐలయ్య, మామిడిపల్లి రమేష, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మన్న, నాయకులు గూడేల్లి ఎల్లయ్య, మాజీ వార్డు సభ్యులు పంజాల సోమయ్య, నకిరెడ్డి సమ్మిరెడ్డి ,పార్టీ సభ్యులు పబ్బోజు ఏకాంతా చారి, తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులే : సీపీఐ

నవతెలంగాణ - చిన్నగూడూరు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్న గూడూరు మండల కేంద్రంలోని గుండంరాజు పల్లి గ్రామంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో కుల పీడన మతోన్మాదం, ఆర్థిక దోపిడీ విస్తతంగా కొనసాగుతుందన్నారు. రైతంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన పట్టించుకోని ప్రభుత్వాలపై ప్రజా పోరాటాలే మార్గమని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గంజి శేషాద్రి రెడ్డి, దొంతు స్టాలిన్, పోలేపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అధికారుల వైఖరికి నిరసనగా ఒక్కరోజు దీక్ష

నవతెలంగాణ- మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధి పూల బజారు రోడ్లన్నీ బురదమయంగా ఉన్నాయని, అధికారులు పట్టించుకోవడంలేదని నిరసిస్తూ నేడు బురదలో కూర్చొని ఒక్కరోజు నిరసన దీక్ష కు "సిద్ధమవుతున్నట్లు స్థానికులు మహమ్మద్ ముక్తార్ ప్రకటనలో తెలిపారు. బురద రోడ్లతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

ముదిరాజులను బీసీ-ఎ లోకి మార్చాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ముదిరాజు కులస్తులను బీసీ-డీ నుంచి బీసీ-ఎ లోకి మార్చాలని రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15 నుంచి 20 వరకు ప్రతి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేయాలని ముదిరాజ్ మహాసభ నాయకులు కోరారు. శుక్రవారం స్థానికంగా సంబంధిత పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్, జిల్లా కార్యదర్శి సూరయ్య , ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు లింగాల పిచ్చయ్య, అరిగె విజేందర్ ,కోప్పరి కృష్ణ ,శ్రీనివాస్, అశోకు, శ్రావణ్, సత్యనారాయణ, శ్రీనివాస్ మండలంలోని సొసైటీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

గుమస్తా సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం గుమస్తాల సంఘం నూతన కమిటీని గౌరవ అధ్యక్షుడు ముత్యాల శివకుమార్, రాష్ట్ర నాయకుడు శివారపు శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం కే సముద్రం మార్కెట్ ఆవరణలో ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా బొల్లు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొడకండ్ల ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆరెపు మధు, సిరికొండ శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు గా లెక్కల దేవేందర్ రెడ్డి, బానోత్ హన్మ కోశాధికారి ఆకారపు రవీంద్రాచారి, గౌరవ సలహాదారులుగా బైరు శ్రీనివాసులు, మిరియాల యాకయ్య, బొల్లు చంద్రయ్య, కూన సారయ్య, ముత్యాల స్వామిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బొల్లు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొడకండ్ల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ గుమస్తాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీలో తమకు బాధ్యతలు అప్పగించినందుకు సహకరించిన గుమస్తా సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మెటల్ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ - మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఊల్లెపల్లి గ్రామపంచాయతీ శివారు బోడతండలో మెటల్ రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత గత ఎన్నికల కంటే ముందు ఈ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.208 లక్షలతో సింధు కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో పనులు చేయటానికి అనుమతులు రాగా పనులను ప్రారంభించారు. బోడతండ నుండి వీరారం గ్రామానికి లింకు రోడ్డుగా గత అనేక సంవత్సరాల నుండి రైతుల కోరిక మేరకు ఈ రోడ్డు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరారం, బోడతండ కు చెందిన నాయకులు బొల్లం నర్సయ్య వీరన్ననాయక్, భాషనాయక్, తండా వాసులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వన మహోత్సవం

నవతెలంగాణ-గార్ల

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో వన మహోత్సవంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రూపన్ గోవిందరావు ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోవిందరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అడపాల ప్రసాదరావు, అధ్యాపకులు రఘు బాబు, ఆనందకుమార్, బి జోగ్య నాయక్, వేముల రవీందర్, సత్యనారాయణ, జి.సోమన్నటి. నాగేశ్వరరావు, యూ రాంబాబు, శ్రీనివాస్, సుజాత, స్రవంతి, సంధ్య, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'కళాశాల' సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్, కార్యదర్శి వెలుగు శ్రావణ్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యల పై దృష్టి పెట్టాలని కోరారు. గత ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకొని విద్యారంగ సమస్యలు పరిష్కరిచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ కళాశాల కమిటీని ఎన్నుకున్నారు. కళాశాల అధ్యక్షుడుగా సాంబశివ, కార్యదర్శిగా వి.సాయి, గర్ల్స్ కన్వీనర్ గా దివ్య, కో కన్వీనర్‌గా ఉషా, కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, వికాస్, డి. సంతోష్, డి.గణేష్,వి. పాండు, సురేష్, చరణ్, ప్రేమ్ చంద్, గవాస్కర్, వెంకటేష్, సంతోష్, ఆదిత్, హరిష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ శంకర్

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ పోలేపాక శంకర్ కోరారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికలలో ఇచ్చిన హామీల గురించి ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు రూ.4016 నుండి రూ.6వేల వరకు పెంచాలని, వృద్ధులు, వితంతు, ఒంటరి మహిళ, బీడీ కార్మికులకు, గీతా కార్మికులకు 2016 నుంచి రూ.4 వేల వరకు పెన్షన్ పెంచాలని అన్నారు. వీటిని ప్రతినెల 5వ తేదీలోపు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని, వికలాంగుల హక్కుల చట్టం 2016ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖను స్వతంత్రంగా ఉంచాలని, ప్రభుత్వ ఉత్తర్వు 33ను తక్షణమే అమలు చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని, స్థానిక సంస్థలలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్‌లో వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ నకిరేకంటి వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తలారి అశోక్, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు భూక్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



పాతవారికి వీడ్కోలు.. కొత్తవారికి స్వాగతం

నవతెలంగాణ - మరిపెడ

మహబూబాద్ జిల్లా మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో స్థానిక సీతారాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో పని చేసి బదిలీ పై వెళ్లి న పాత ఉపాధ్యాయులకు వీడ్కోలు పలుకుతూ.. కొత్తగా పాఠశాలలు చేరిన నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. శుక్రవారం నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు రామచంద్ర స్వాగత అభినందనలు తెలిపారు. పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు బి రామ్మోహన్, విజ యలక్ష్మి, బి వెంకటేశ్వర్లు, శ్రీశైలం, సురేష్, మే రీ షీలా, ప్రసాద్ రావు శంకర్ నాయక్, ప్రేమ్ సాగర్, మధుకర్,రాజ్ కుమారి, వెంకన్నగ్, సురేష్, సఫియా బేగం, ఉమాదేవి బదిలీపై వెళ్లారు. వీరంతా ఈ పాఠశాలకు జ్ఞాపకార్థకంగా కుర్చీలను బహూకరించారు.



ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని హరిపిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీల్లో వెళ్లిన ఉపాధ్యాయులతో పాటు ప్రమోషన్‌పై వచ్చిన ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎల్. శ్రీనివాసులు, విజయలక్ష్మి లతోపాటు పాఠశాలకు ప్రమోషన్ పై వచ్చిన చంద్ర ప్రకాష్, రాజుల తోపాటు రవీందర్, ఆంజనేయులును శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మిట్టకోల రవి, కొరవి సుధాకరాచారి, మధుకర్, రాజేశ్వర్, నారాయణ, కుమార్, సంపత్ కుమార్, శంకర్, తస్లీమా సుల్తానా, మహేందర్, సంపత్, నిమ్మల రవి, మౌనిక, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

'శేఖర్' సేవలు ప్రశంసనీయం: విజయ్‌కుమార్



నవతెలంగాణ-పెద్దవంగర

ఉపాధ్యాయుడు గుర్రం శేఖర్ సేవలు ప్రశంసానీయమని చిట్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు చిక్కాల సతీష్ అన్నారు. మండలంలోని రామచంద్రు తండా ప్రాథమిక పాఠశాలలో తొమ్మిదేళ్లగా విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన శేఖర్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కళ్యాణి, ఉపాధ్యాయులు సోమారపు ఐలయ్య, యాకుబ్ పాషా, మురళి, ప్రభాకర్, బాలరాజు, ఎర్ర వెంకన్న, జనార్ధన్, అజయ్, మాజీ సర్పంచ్ చిలుకమ్మ, అంగన్వాడీ టీచర్ మమత, గ్రామస్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

పేరెంట్స్ కమిటీ ఆర్థిక సహాయం

నవతెలంగాణ -కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని గిరిజన కళాశాలలో 9వ తరగతి విద్యార్థిని ఇటీవల మొదటి అంతస్తు నుండి దూకగా గాయాలు అయ్యాయి. పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్ పేరెంట్స్ అందరి సహకారంతో రూ.46100 వైద్య ఖర్చుల నిమిత్తం విద్యార్థిని తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు బానోత్ రవి, విద్యార్థుల తల్లిదండ్రులు బాలు నాయక్, బాలు, లాలూ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
శనివారం జులై 13, 2024 www.navatelangana.com

మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులపై ముందస్తు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ- ములుగు



మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులపై ముందస్తు చర్యలు చేపట్టాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మెడికల్ అండ్ హెల్త్ సీజన్ మలేరియా, డెంగ్యూ. చికెన్ గునియా మీద శుక్రవారం జరిగిన సమావేశంలో ముందస్తు ప్రణాళిక గురించి అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ మండలాలలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వ్యాధి సోకిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డ్రగ్స్ నిలువ మీద సమీక్షా నిర్వహించారు. అంతేకాకుండా ఇంటింటా సర్వే నిర్వహించి ఇంట్లో నీళ్లు నిలువ లేకుండా కొబ్బరి చిప్పలలో నీటిని నిల్వకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ప్రభుత్వ రెసిడెన్ హాస్టల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయాలన్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిప్యూటీ డిఎంహెచ్వో రవీందర్, మండలాల మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ఏడో రోజు కు చేరిన అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-ములుగు

65 సంవత్సరాల పైబడిన అంగన్వాడీ టీచర్లుకు 2 లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు, జీతంలో సగం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు ఏడో రోజు చేరాయి. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రేమకుమారి మాట్లాడుతు అంగన్వాడీ ఆయాలకు బోన్ పరీక్షలు జరిపి, టీచర్స్, ఆయాలను సెంటర్ కు రావొద్దు అని తాళాలు అప్పజెప్పాలని అంటున్నారు.దీనితో అందరు ఆందోళన చెందుతున్నారు. కొత్త జీ ఓ వచ్చే వరకు పాత జీ ఓ ప్రకారం చేస్తున్న రిటైర్మెంట్ ప్రక్రియ ను అపాలి అని తాజా గా జూన్ 29 న విడుదల చేసిన మెమో నెంబర్ 1334 ను ఉపసంహరించుకొని 65 సంవత్సరాలు దాటిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలి అన్నారు. అదేవిధంగా జీతంలో సగం పెన్షన్గా ఇవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో సరిత, సూరమ్మ, వెంకటేశ్వరి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

నల్లబెల్లి ఎస్సైగా ప్రశాంత్‌బాబు

నవతెలంగాణ-నల్లబెల్లి

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 27మంది సబ్ ఇన్స్పెక్టర్లను పోలీసు కమిషనర్ కిషోర్ ఝూ బదిలీలు చేయగా నల్లబెల్లి ఎస్సైగా శుక్రవారం ప్రశాంత్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. నల్లబెల్లి ఎస్ఐగా పనిచేసిన రామారావు సుబేదారికి బదిలీపై వెళ్లారు.

హిందీ ఉపాధ్యాయురాలికి సన్మానం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని లింగాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తు బదిలీపై వెళ్తున్న రాజాచులోచన, కుమారస్వామి లకు పూర్వ విద్యార్థులు తప్పెట అఖిల్, బూర్గుల రవి, పిండి రాజు కుమార్, సవిత, శ్రీనాథ్, రోజా, బన్నీ శుక్రవారం ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబూసలీమ్, ఉపాధ్యాయులు ఇంద్రకరుణాకర్‌రెడ్డి, సురేష్, రమణయ్య పరమేశ్వర్, వీరాస్వామి, ఉపాధ్యాయురాలు జయశ్రీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆర్మూర్ మండల కేంద్రంలో స్థానిక సీఐ ఆర్ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మర వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా టూ వీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మిగతా వాహనదారులు విధిగా సీట్ బెల్టు ధరించాలన్నారు. నూతన చట్టాల్లో శిక్షలు, జరిమానాలు భారీగా ఉన్నాయని, వాహనదారులు తగిన జాగ్రత్తతో వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్కింగ్ స్థలంగా మారిన జాతీయ రహదారి

నవతెలంగాణ-వాజేడు

అధికారుల ఆదేశాలు మున్నాళ్ళకే పరిమితం.మండపాక వద్ద 163 జాతీయ రహదారిని ఇసుక లారీ డ్రైవర్లు లారీలతో పార్కింగ్ స్థలం లా వినియోగించుకుంటూ రహదారి పై ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు గురించేస్తున్నారు. అనేక సార్లు మండపాక వద్ద జాతీయ రహదారి పై వాహన దారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు విడిచిన సంఘటనలు వున్నాయి. పై అధికారుల ఆదేశాలు మేరకు కొన్ని రోజుల వరకు పోలీస్ సిబ్బందిని పెట్టి లారీల నిలుపుదల కట్టడి చేశారు. మళ్లీ షరా మాములే అవడంతో జాతీయ రహదారి పార్కింగ్ స్థలం లా మారింది.

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

నవతెలంగాణ-వాజేడు

బొగత జలపాతాన్ని వెంకటాపురం సీఐ బండారి కుమార్ సందర్శించారు. జలపాతం వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్ ఆధ్వర్యంలో ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.జలపాత సందర్శకులు గమనించాలని కోరారు.

వర్ధన్నపేటలో యువకుడిపై కత్తితో దాడి

- ఓకే సామాజిక వర్గానికి చెందిన ఇరు వర్గాల మధ్య ఘర్షణ
- భారతీయుడు 2 సినిమాకి వచ్చి సినిమా రేంజ్ లో ఫైట్
- వరంగల్ జిల్లాలో రోజుకో రక్తపు మరక

నవతెలంగాణ - వర్ధన్నపేట (రాయపర్తి)



మొన్న రాయపర్తి మండలం బురహన్ పల్లి గ్రామంలో భూ తగాదాలతో ఒకరు హత్య.. నిన్న చెన్నారావుపేట మండలంలో 16 చింతల తండాలో ప్రేమ ఉన్మాదంతో జంట హత్యలు.. నేడు వర్ధన్నపేట మండల కేంద్రంలో ఓ సినిమా థియేటర్లో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇరు వర్గాల మధ్య ఘర్షణ ఇందులో ఒక యువకుడిపై కత్తితో దాడి ఇలా వరంగల్ జిల్లాలో రోజుకో రక్తపు మరక ఘటన వెలుగులోకి వస్తుంది. వివరాల్లోకి వెళితే వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎస్వీఎస్ సినిమాస్ (భారతీయ కళానాటక సమితి)లో ప్రేక్షకులు భారతీయుడు 2 సినిమా చూస్తున్నారు. మహబూబాద్ జిల్లా తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన విజయ్ అనే వ్యక్తిని అదే బుడగ జంగాల సామాజిక వర్గానికి చెందిన ఊర కష్ణ అనే వ్యక్తి కత్తితో విచక్షణ రహితంగా హత్యాయత్నం చేశాడు. నిందితుడు కష్ణది వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన వ్యక్తిగా సమాచారం. విజయ్ కడుపులో సుమారు ఐదుసార్లు కత్తితో పొడిచినట్లు అతని మిత్రులు తెలిపారు. ఈ దాడిలో గంధం రాజ్ కుమార్ అనే వ్యక్తికి కూడా స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. దాడి పథకం ప్రకారమే జరగగా ఒక్కసారిగా సినిమా థియేటర్ రణరంగంగా మారడంతో థియేటర్ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. వారి మధ్య గొడవ ఎందుకు తలెత్తింది.. కత్తితో దాడి చేసుకునే వరకు ఎందుకు వెళ్లారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

ఉత్తమ విద్య బోధనతోనే ప్రత్యేక గుర్తింపు

మండల నోడల్ అధికారి రాపాక సదానందం

నవతెలంగాణ-పర్వతగిరి



ఉత్తమ విద్య బోధనతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మండల్ నోడల్ అధికారి వర్ధన్నపేట ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాపాక సదానందం అన్నారు. వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట ప్రాథమిక పాఠశాలలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం దమ్మన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండ రమేష్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సదానందం పాల్గొని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునీలను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. నూతనంగా బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సదానందం మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఉత్తమ విద్య బోధనతోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని, పాఠశాలల బలోపేతానికి కషి చేయాలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీమతి విద్యావతి, శ్రీనివాసచార్యులు, అరుణజ్యోతి, సుదయ్, శ్రీనివాస్, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల పరిస్థితిని అర్థం చేసుకొని తక్షణమే డీఎస్సీ పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని రివల్యూషన్ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ధన్నపేట ఇన్చార్జి ఈరెల్లి శ్రీనివాస్, అంబేద్కర్ ఫెలోషి అవార్డు గ్రహీత బీర్రు కుమారస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్ధన్నపేట మండల కేంద్రం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఓయూలో విద్యార్థి నిరుద్యోగులపై పోలీసుల భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల మానసిక సన్నదత్త ప్రిపరేషన్ సిలబస్‌లను కనీసం పరిగణలోకి తీసుకోకుండా విద్యార్థి నిరుద్యోగ డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం చేయాలని చూస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా డీఎస్సీ అభ్యర్థులు పరీక్షలు వాయిదా వేయాలని కోరుతుంటే ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న నిరుద్యోగులు, మీడియా మిత్రులపై పోలీసుల భౌతిక దాడులను మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

ఎరుకల జాతిని సీఎం దత్తత తీసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఎరుకల జాతి అభివద్ధి బాగు కోసం రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి దత్తత తీసుకోవాలని మాజీ సర్పంచ్ పల్లకొండ హైమ మల్లయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 10లక్షల మంది జనాభా కలిగి ఉండి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ఆర్థిక రాజకీయంగా వెనుకబాటు తనని గుర్తించి ఎరుకల జాతి అభివద్ధి కోసం ప్రత్యేకంగా ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎంకు కతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ముందు ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ మహాసభలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఏకలవ్య కార్పొరేషన్‌కు బడ్జెట్ సమావేశంలో రూ.500కోట్లు బడ్జెట్ కేటాయించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని నోడల్ అధికారిగా యపు లింగారెడ్డి అన్నారు. మండలంలోని జడ్పీ హెచ్ఎస్ ఏనుగల్లు ఉన్నత పాఠశాలలో పనిచేసి పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం ఆత్మీయ వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి అధ్యక్షతన జరిగింది. పాఠశాలలో బోధించిన కోట హైమావతి, స్కూల్ అసిస్టెంట్, జె. భారతి తెలుగు, వ్యాయామ ఉపాధ్యాయుడు కుమారస్వామి బదిలీపై వెళ్లారు. హిందీ బోధించిన ఆకుల అశోక్ పదోన్నతిపై వెళ్లారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

కాటాపూర్‌లో గంగమ్మ బోనాలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ గ్రామంలో గంగ పుత్రుల సంఘం అధ్యక్షులు ఇందారపు వీరయ్య ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి గురువారం ఘనంగా బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక భక్తి శ్రద్ధలతో వండి కోరిన మొక్కులు తీర్చే కొంగు బంగారం అయినా గంగమ్మ తల్లికి గ్రామ పురవీధుల్లో ర్యాలీగా వెళ్లి బోనం సమర్పించారు. కార్యక్రమంలో గంగ పుత్రుల సంఘం నాయకులు ఇందారపు లాలయ్య, రామిండ్ల లాలయ్య, బట్టు రాజు, ఇందారపు (డబ్బా) లక్ష్మియ్య, తాండ్ర రాము, రామిండ్ల నరయ్య, గుండారం సంతోష్, నర్సింగరావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.